అడవి తల్లి పరిరక్షకులు.. ఆదివాసీలు




● కొండా కోనలు.. ప్రకృతే వారికి ఆధారం ● నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

8 లో

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

వికారాబాద్

బుధవారం 9 ఆగస్టు 2017 / 20



రైతులే కథానాయకులు

● కరెంట్ పీడ పోయింది ● మన డబ్బును మనమే ఖర్చు చేసుకుందాం.. ఆదాయం ఉంది, డబ్బు ఉంది

● అవినీతి, కుంభకోణాలు లేకుండా రెవెన్యూ ల్యాండ్ రికార్డ్స్ సెట్‌రైట్ చేయిస్తున్నా ● ఇంటింటికి ఆరు మొక్కలు నాటిన వారికి రెండేసి పాడి గేదెలు

● గ్రామాలాభివృద్ధికి అధిక నిధులు ● మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి గ్రామసభలో సీఎం కేసీఆర్ వరాల జల్లులు

20 లో





గ్రామసభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్

గ్రామాల్లో విద్యార్థులు, రైతులు కథానాయకులుగా తయారుకావాలి. రాష్ట్రంలో కరెంటు పీడ పోయింది. రానున్న రోజుల్లో అన్ని జిల్లాలకు 24గంటల కరెంటు సరఫరా చేస్తాం. భూముల మ్యుటేషన్ అధికారం తహసీల్దార్లకే అప్పగించనున్నాం. నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలను సృష్టించడానికి వీలులేకుండా, కొత్త పద్ధతిలో పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తాం. రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా రూపాయి లంచంలేకుండా రైతులకు కొరియర్ ద్వారా పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తాం. తెలంగాణను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తే బాగుపడుతామని, బంగారు చేపలాంటిదని దోపిడీ చేస్తున్నారని ప్రతి వేదికపై వాదించా.

-సీఎం కేసీఆర్



మాట్లాడుతున్న కలెక్టర్ దివ్య

రెవెన్యూ రికార్డు శుద్ధీకరణ

హరితహారం మొక్కలను జియోట్యాగింగ్ చేయాలి

కలెక్టర్ దివ్య దేవరాజన్

రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కలెక్టర్ దివ్య దేవరాజన్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో మన భూమి- మన రికార్డు కార్యక్రమంపై నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కాగా హరితహారం కింద నాటిన మొక్కలన్నీ జియోట్యాగింగ్ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ కలెక్టర్‌ను ఆదేశించారు. వివరాలు 3లో..

వారు మొక్కలు నాటించినోళ్లు కాదు... నీరు పోసి పెంచినోళ్లు కాదు.. చెమటోడ్చి వాటికి కంచెవేసి కాపాడిన వారు అంతకంటే కాదు... కానీ కొందరు అక్రమార్కులు వారి సొంత ఆస్తిలా ఆయా ప్రాంతాల్లో ఏపుగా పెరిగిన విలువైన చెట్లను యథేచ్ఛగా నరికి తరలిస్తున్నారు. ఒకవైపు హరితహారం పేరిట ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తుండగా, మరోవైపు అక్రమార్కులు చెట్లను ఇష్టానుసారంగా నరికేస్తున్నారు. దీంతో అడవి తల్లి శోకిస్తోంది. కంటికి రెప్పలా అడవిని కాపాడాల్సిన ఆ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో తూగుతున్నారు. దీంతో కలప వ్యాపారుల దందా జోరుగా సాగుతోంది. ఇటు నాటుడు.. అటు నరుకుడు అన్న చందంగా తయారైంది జిల్లాలోని పచ్చదనం పరిస్థితి.

యథేచ్ఛగా నరికివేత



7 లో



మర్పల్లి ఆరోగ్య కేంద్రంలో చేరిన రోగులు

మంచమెక్కిన మర్పల్లి

మండల పరిధిలోని గ్రామాల్లో లోపించిన పారిశుధ్యం

వాంతులు, విరేచనాలు, చలిజ్వరాలతో సతమతం..

ఆసుపత్రికి రోగుల తాకిడి

మర్పల్లి మండల పరిధిలో 19 గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం లోపించింది. సరైన నిధులు లేక సర్పంచులు పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో ఏ గ్రామంలో చూసినా మురుగుకాలువలు నిండి రోడ్లపై ప్రవహిస్తున్నాయి అపరిశుభ్రత కారణంగా వాంతులు, విరేచనాలతో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ఆస్పత్రికి రోగుల తాకిడి పెరిగింది. వివరాలు 7లో..

ఆంధ్రజ్యోతి/ఇంటర్వ్యూ

బాలకార్మిక వ్యవస్థను

అరికట్టేందుకు చర్యలు

● మేడ్చల్ జిల్లా కార్మిక శాఖ

సహాయ కమిషనర్ శ్యాంసుందర్ రెడ్డి



కీసర రూరల్ : బాల కార్మిక వ్యవస్థను అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుంది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో చేపట్టిన పలు కార్యక్రమాలపై కార్మికశాఖ సహాయ కమిషనర్ శ్యాం సుందర్‌రెడ్డి ఆంధ్రజ్యోతికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. కార్మికులుగా కొనసాగుతున్న 14 సంవత్స రాలలోపు చిన్నారులకు విముక్తి కల్గిస్తున్నాం. అందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని చేపడుతున్నాం. ఇందులో పోలీసుశాఖ, శిశు సంరక్షణ శాఖలను సమన్వయం చేసుకుని నిర్వర్తిస్తున్నాం. బాలలను కార్మికులుగా నియమించుకుని పనిచేయించుకుంటున్న యాజమాన్యాలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నాం. జరిమానాలు విధించడంతో పాటు, కేసులు నమోదు చేస్తున్నాం. కర్మాగారాల్లో పనిచేస్తున్న కార్మికునికి ఆ యజమాని వేతనాలు చెల్లించడానికి నిరాకరించినా, అలస్యం చేసినా, యజమానిపై వేతన చెల్లింపుల చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కార్మికునికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. కర్మాగారాల్లో పనిచేసే కార్మికులు, వాహనాలను నడిపే డ్రైవర్‌లు ప్రమాదవశాత్తు మరణించినా, అంగవైకల్యం పొందినా సహాయ కార్మిక కమిషనర్ ముందు కేసు నమోదు చేసి, వారికి తగిన నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటాం. కార్మికుల సంక్షేమం పెంపొందించుటకు కావలసిన ఆర్థిక సహాయం అందించుటకు సంక్షేమ నిధిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దుకాణాల్లో, వ్యాపార సంస్థల్లో, కర్మాగారాల్లో, మోటారు రవాణా సంస్థలలో, సహకార సంఘాల్లో, ధర్మాదాయ శాఖల్లో పని చేయుచున్న వారు కార్మిక సంక్షేమ నిధికి జమచేయు కార్మికులు చట్టపరిధిలోకి వస్తారు. కార్మికుడు తన వాటాగా రూ.2/-, యజమాని కార్మికుని తరపున రూ.5/- నిధికి చెల్లించవలెను. క్యాన్సర్, కిడ్నీ, బ్రెయిన్ ట్యూమర్, గుండెజబ్బు, పక్షవాతం, ఎయిడ్స్, ప్రమాదాల్లో గాయాలకు చికిత్స పొందుతున్న కార్మికులకు లేదా వారి కుటుంబ సభ్యులకు రూ.20 వేల వరకు అర్థిక సహాయం అందించబడును. ప్రమాదంలో మరణం సంభవిస్తే ఈ పథకం కింద రూ.30 వేలు ఆర్థిక సహాయం అందజేయబడును. కర్మాగారాల్లో ప్రమాదాలు జరిగి అంగవైకల్యం సంభవించిన పక్షంలో రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించబడును. ప్రతిభ ఆధారంగా కార్మికుల పిల్లలకు విద్యా ప్రోత్సాహం కింద స్కాలర్‌షిప్పులు అందజేయబడును. పదవ తరగతి, ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, మెడిసిన్, లా, బీఎస్సీ (అగ్రికల్చర్, హార్టికల్చర్), బిడిఎస్, డియమ్ఎల్‌టి, యమ్ఎల్‌టి వంటి విద్యనభ్యసిస్తున్న వారికి ఆర్థిక ప్రోత్సాహకం మంజూరు చేయబడును. ఈ పథకంలో లబ్ధిపొందుటకు జనవరి మొదటి వారం నుంచి ఫిబ్రవరి 15లోపు దరఖాస్తు చేసుకోవాలి. వికలాంగులైన విద్యార్థులకు సంవత్సరానికి ప్రత్యేక విద్యా ప్రోత్సాహకం కింద రూ.4 వేలు స్కాలర్‌షిప్ అందజేయబడును. కార్మికుల ఆదాయం పెంచుటకు కుటుంబ సభ్యులకు కుట్టుపని, ఎంబ్రాయిడరి వంటి నైపుణ్య వృత్తుల్లో ఉచిత శిక్షణ ఇవ్వబడును.

లాభాల బాటలో కీరసాగు

● అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్

● ఏటేటా పెరుగుతున్న సాగు విస్తీర్ణం

వ్యవసాయం

దోమ: సంప్రదాయంగా వస్తున్న పంటల సాగులో నష్టపోతున్న రైతులు ప్రత్యామ్నాయ పంట సాగుపై మొగ్గు చూపుతున్నారు. పంటల సాగు మార్పుతో రైతులు మంచి లాభాలు గడిస్తున్నారు. ఇక్కడి రైతులు పండిస్తున్న పంటలకు దేశ స్థాయిలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో ఎంతో ప్రావీణ్యం సంతరించుకుంది. వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మల్లేపల్లి, ఐనాపూర్, బట్ల చందారం తదితర గ్రామాల్లో కీర పంట సాగు చేస్తున్నారు. దోమ మండలంలో రైతులు సాగు చేస్తున్న కీర జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో సరఫరా అవుతుంది. మనదేశంలో పండించిన కీర రష్యా, ఫ్రెంచ్, జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్, ఇంగ్లాండ్, అమెరికా వంటి దేశాలకు సరఫరా చేస్తున్నారు. ఏడాదిలో ఐదు పంటలు సాగు చేసుకునే వెసులుబాటు కీర పంట సాగుకే సాధ్యమవుతుంది. రైతులు ఇక్కడ పావు, అర ఎకరాల్లో సాగు ప్రారంభించి నేడు 50 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. కీరసాగులో మంచి లాభాలు రావడంతో రైతులు ఏటేటా సాగు విస్తీర్ణాన్ని పెంచుకుంటున్నారు. కీర సాగు చేయడానికి ప్రోటోసన్ ఆగో ఎక్స్‌పోట్ అనే కంపెనీవారే విత్తనంతో పాటు పండించిన పంటకు వారే ధర నిర్ణయించి వాటికి రసాయన, క్రిమిసంహారక ఎరువులు కూడా రైతులకు పంపిణీ చేస్తారు. డబ్బును రైతులు కీరలు విక్రయించినప్పుడు అందులో నుంచి తీసుకుంటారు. 30 రోజుల్లోనే ఈ కీరల కాత ప్రారంభమై, తెంపడం పూర్తి అవుతుంది. పంట మొత్తం రెండు నెలల వ్యవధిలోనే పూర్తి అవ్వడం జరుగుతుంది. చిన్న సైజులో ఉన్న కీరలకే ధర అధికంగా నిర్ణయిస్తారు. పెద్ద సైజులో ఉంటే వాటికి ధర తక్కువగా నిర్ణయిస్తారు. రైతులకు విత్తనాలు పంపిణీ చేసినప్పుడే సైజును బట్టి ధరలు ముందుగానే నిర్ణయిస్తారు. 14.5 సైజ్ ఉండే కిలో కీరలకు రూ.30, 17 ఎంఎం సైజ్‌లో ఉండే కీరలకు కిలో రూ.19, 25ఎంఎం సైజ్‌లో ఉండే కీరలకు రూ.11, 33 ఎంఎం సైజ్‌లో ఉండే కీరలకు రూ.4 చొప్పున జల్లీల విధానంతో వీటికి ముందుగానే ధర నిర్ణయిస్తారు. ఒక ఎకరా సాగు చేసుకునే రైతు 65 రోజుల్లో రూ.40-50 వేల వరకు లాభం పొందే అవకాశం ఉంటుంది. నేల పైన కీర సాగు చేయడం కాకుండా పందిళ్ల సాగుతో కీర సాగు చేస్తే ఇంకా ఎక్కువ మొత్తంలో లాభం వచ్చే అవకాశం ఉంటుందని రైతులు అంటున్నారు. తక్కువ నీటితో ఎక్కువ సాగు చేసుకునే వెసులుబాటు ఉంటుంది. రైతులు లాభం పొందవచ్చు. రైతులు సాగు చేసిన కీరలకు గ్రామాల్లోనే కంపెనీ వారు ఏజెన్సీల ద్వారా జల్లీలు పట్టి కీరల సైజులు తీసిన అనంతరం ఇక్కడి నుంచి నగరంలోని కవిడిపల్లి తదితర ప్రాంతాలకు తరలిస్తారు. అక్కడి నుంచి డబ్బాలలో ప్యాకింగ్ చేసి తరలిస్తారు. ఆయా గ్రామాల్లో రైతులు అతి తక్కువ కాలంలోనే ఎక్కువ లాభాలు పొందవచ్చని నాలుగైదు ఏళ్ల నుంచి కీరల సాగు చేసేందుకు ముందుకు వస్తున్నారు. ఈ కీరల సాగుకు పండ్ల తోటలకు, కూరగాయల సాగుకు డ్రిప్ సౌకర్యం ఎలా ఏర్పాటు చేస్తారో అలాగే కీరల సాగులో కూడా డ్రిప్ సౌకర్యం ఏర్పాటు చేసుకుంటారు. రైతులు సాగు చేసిన ఈ పంట విత్తిన దశ నుంచే పంట దిగుబడి రాక సాగు చేసిన రైతు నష్టాలకు గురైతే రైతుల దగ్గర నుంచి ఎలాంటి డబ్బు వసూలు చేయకుండా సాగు విధానాన్ని బట్టి కంపెనీ వారు వారికి నష్టపరిహారం కూడా చెల్లిస్తారు. ఈ కీరలు చల్లదనాన్ని ఇవ్వడంతో వేసవి కాలంలో ఎక్కువ డిమాండ్ ఉంటుంది.



బట్లచందారం తండాలో నేలపై సాగవుతున్న కీర



ట్రేలలో నింపిన కీరలు

పదేళ్ల నుంచి కీర సాగు



దోమ మండలంలో గత పది సంవత్సరాల నుంచి రైతులు కీర సాగు చేస్తున్నారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధరలు ప్రకటించకపోయినా కీర సాగు చేసుకునే రైతులకు ముందుగానే ధరలు నిర్ణయిస్తారు. సంవత్సరంలో ఒక రైతు ఐదు పంటలు సాగు చేసుకునే వెసులుబాటు ఏ పంటకు లేదు. 65-70 రోజుల వ్యవధిలోనే పంట పూర్తి అవుతుంది.

-వి.కాశయ్య, ఫీల్డ్ కన్సల్టెంట్, మల్లెపల్లి

మంచి లాభాలు ఉన్నాయి



పది సంవత్సరాల నుంచి కీర పంటను సాగు చేసుకొని బ్రతుకుతున్నాను. మాకు ఉన్న ఒక ఎకరా పొలంలో అర ఎకరా పందిరి ఏర్పాటు చేశాను. ఆ పందిళ్ల సాగులో 8 గుంటల భూమిలో కీర సాగు చేశాను. ఈ 8 గుంటలు సాగు చేసిన కీర పంటతో రూ.20 వేలు లాభం పొందుతున్నాను. భార్యాభర్తలిద్దరం ఆ పంటను ఇతర కూలీలపై ఆధారపడకుండా చేసుకుంటాము.

-వెంకటమ్మ, మల్లేపల్లి

తక్కువ నీటితో కీర సాగు



కొన్ని సంవత్సరాల నుంచి తక్కువ నీటితో కాలువల ద్వారా కీర పంటను సాగు చేస్తున్నాను. అర ఎకరా కీర సాగు చేసుకుంటే రూ.30 వేల రూపాయలు లాభం వచ్చింది. ఆరు సంవత్సరాల నుంచి కీర పంటను సాగు చేసి మంచి లాభాలు పొందుతున్నాను. సంవత్సరంలో నాలుగు సార్లు కీర పంటను సాగు చేస్తున్నాం.

-లక్ష్మన్‌నాయక్, బట్లచందారం తండా

నిత్యపూజలతో అలరారుతున్న బ్రహ్మగిరి క్షేత్రం

ఆధ్యా



చేవెళ్ల రూరల్ : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలోని బ్రహ్మగిరి క్షేత్రంలో నెలకొనిఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో సిద్దయ్య, విశ్వకర్మ, గాయత్రీ మాత, గణపతి విగ్రహాలతో పాటు గుడి బయట ఆంజనేయస్వామి, జంట నాగదేవతల విగ్రహాలను నెలకొల్పి భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. ఈ క్షేత్రం భక్తులతో నిత్య పూజలందుకుంటోంది. మహిమాన్వితమైనదిగా భక్తుల నమ్మకం. కాలజ్ఞానం రచించిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయాన్ని నెలకొల్పేందుకు విశ్వబ్రాహ్మణులు దాతల సహాయంతో గుడి నిర్మాణం పూర్తి చేశారు. ఈ దేవాలయంలో ప్రతి సోమ, శుక్ర, గురువారాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. దేవాలయ ప్రాంగణంలోఉన్న శ్రీ గాయత్రీ మాతకు ప్రతి గురువారం మహిళలు పెద్దఎత్తున కుంకుమార్చనతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామికి మొక్కితే కోరికలు తీరతాయని భక్తుల నమ్మకం. ఈ దేవాలయానికి చేవెళ్ల ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, మహిళలు నిత్యం వస్తుంటారు. ఈ క్షేత్రాన్ని దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకోవాలని దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వి. లింగాచారి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

సీనియారిటీని బట్టి ఉపాధ్యాయులకు

పదోన్నతులు కల్పించాలి

● పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చేవెళ్ల స్వామి

ఉద్యోగపర్వం




చేవెళ్ల రూరల్ : ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వర్తించాలి. సర్వీస్ రూల్స్‌పై కోర్టు స్టే ఇవ్వడాన్ని ప్రభుత్వ ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్నారు. సీనియారిటీని బట్టి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి. అర్హత కలిగిన ఉపాధ్యాయుడికి జూనియర్ కళాశాల లెక్చరర్‌గా పదోన్నతి కల్పించాలి. ప్రతి పాఠశాలకు కంప్యూటర్‌లను ఏర్పాటు చేయడంతో పాటు కంప్యూటర్ బోధకుడిని నియమించాలి. స్థానిక సంస్థల్లో పని చేసే ఉపాధ్యాయ పోస్టులకు లోకల్ క్యాడర్ పోస్టులుగా రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా ఆర్గనైజేషన్ చేసేందుకు ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తవు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

యుద్ధ ప్రాతిపదికన రెవెన్యూ శుద్ధీకరణ

● కలెక్టర్ దివ్య దేవరాజన్

వికారాబాద్ : రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో మన భూమి-మన రికార్డు కార్యక్రమంపైన తాండూరు డివిజన్ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, వీఆర్‌వోలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎలాంటి తప్పులకు చోటు కల్పించకుండా రెవెన్యూ రికార్డులన్నీ సక్రమంగా ఉండేలా రూపొందించాలని ఆదేశించారు. రికార్డుల్లో రైతుల పేర్లను సరిచేయాలని, పహాణీ, వెబ్ పహాణీలో కూడా ఒకే విధంగా ఉండేలా సరి చేసుకోవాలని ఆమె సూచించారు. వెబ్ పహాణీని ప్రింట్ తీసుకుని రికార్డుల్లో మార్పులను చేసేందుకు సంబంధిత భూ పట్టాదారులు అంగీకరించినట్లు వారితో సంతకం తీసుకుని తహసీల్దర్ సమక్షంలో ఆ మార్పులను సరిచేయాలని స్పష్టం చేశారు. పట్టాదారు మృతి చెందినట్లయితే వారసులకు సంబంధించిన వారి పేర్లను ఆ స్థానంలో పొందుపరచాలని సూచించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి వచ్చే పేద రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. భూములు విక్రయించిన వారి పేర్ల స్థానంలో కొనుగోలు చేసిన వారి వివరాలను వెంటనే పొందుపరిచేలా మార్పులు చే సేలా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. సర్వే నెంబరులో రిజిస్ట్రేషన్ చేసిన భూమిని సర్వే చేసి రికార్డుల్లో కొనుగోలు చేసిన వారి పేరిట నమోదు చేయాలని సూచించారు. వేర్వేరు జరిగిన సమావేశంలో డీఆర్‌వో సంధ్యారాణి, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాస్, జిల్లా జాయింట్ కలెక్టర్ సురేష్‌పొద్దార్, డీఎఫ్‌వో శ్రీలక్ష్మి, డీఆర్‌డీవో జాన్సన్, తాండూరు డివిజన్ తహసీల్దార్లు, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

హరితహారం మొక్కలను జియో ట్యాగింగ్ చేయాలి

హరితహారం కింద నాటిన మొక్కలన్నీ జియోట్యాగింగ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. మంగళవారం సచివాలయం నుండి హరితహారం, తాగునీటి సమస్య, బతుకమ్మ చీరలు, స్వాతంత్ర దినోత్సవ వేడుకలు, రెవెన్యూ అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివ్య మాట్లాడుతూ, ఇప్పటి వరకు జిల్లాలో 33 లక్షల మొక్కలను నాటామని, ఈ మొక్కల సమాచారం జియో ట్యాగింగ్ ద్వారా నమోదు చేస్తామని తెలిపారు. మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికపుడు హరితహారంపై సమీక్షిస్తున్నామని ఆమె చెప్పారు. మొక్కలకు నీరు పోసి సంరక్షించేందుకు ప్రతి శుక్రవారం వాటర్‌డే నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. సీజనల్ వ్యాధుల ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె సీఎస్‌కు వివరించారు. తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బతుకమ్మ చీరల పంపిణీకి ఏర్పాట్లు చేస్తామన్నారు. మిషన్ భగీరథ పనులను ఎప్పటికపుడు పర్యవేక్షిస్తున్నామని వివరించారు.

స్వాతంత్ర్య వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

● సమీక్షలో జేసీ సురేశ్ పొద్దార్


హాజరైన అధికారులు (ఇన్‌సెట్లో) మాట్లాడుతున్న జేసీ సురేశ్ పొద్దార్

వికారాబాద్ రూరల్ : వికారాబాద్ జిల్లా ఆవిర్భవించిన తరువాత తొలిసారి జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ సురేష్‌పొద్దార్ ఆదేశించారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపైన జేసీ తన చాంబర్‌లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొనే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ వేడుకలకు జిల్లా ప్రజలు, వివిధ పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరు కానున్నందున వేడకల ప్రాంగణంలో తాగునీరు వంటి సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సభా స్థలిలో స్టేజి, బారికేడ్లు, షామియానాలు ఏర్పాటు చేయాలని, ప్రజాప్రతినిధుల కోసం ప్రాంగణంలో తగిన ఏర్పాట్లను చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డీఆర్‌వో సంధ్యారాణి, ఆర్డీవో విశ్వనాథం, డీఈవో దీపిక, డీఎస్‌సీడీవో హన్మంత్‌రావు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ప్రవీణ్‌కుమార్, డీసీఎస్‌వో పద్మజ, డీహెచ్‌వో సంజయ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వర్షాల కోసం ప్రత్యేక పూజలు

కొడంగల్: వర్షాలు కురవాలని మంగళవారం మండల పరిధిలోని అన్నారంకు చెందిన ఆంజనేయస్వామి భజన మండలి సభ్యులు, గ్రామస్థులు గ్రామ శివారులోని మాడమీదిపల్లి ఆంజనే యస్వామి ఆలయానికి 3కిలో మీటర్ల మేర భజనలతో కాలిన డకతో వెళ్లారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ వరుణ దేవుడి కరుణ కోసం భజన కార్యక్రమాలతో హోరెత్తించారు. అదే విధంగా 4నాలుగు రోజులుగా కొడంగల్ వడ్డర్‌గల్లీ ఆంజనేయ స్వామి భజన మండలి సభ్యులు సమీపంలోని సిద్ధనొంపు ఆంజ నేయస్వామి ఆలయానికి భజనలతో బయలుదేరి వర్షాల కోసం పూజలు నిర్వహించారు. దీంతో పాటు మండల పరిధిలోని కొండా రెడ్డిపల్లి, అప్పాయిపల్లి తదితర గ్రామాలకు చెందిన ప్రజలు ప్రతి రోజు భజన కార్యక్రమాలతో వరుణదేవుడిని ప్రార్థిస్తున్నారు.


అన్నారంలో వర్షం కోసం భజన చేస్తున్న గ్రామస్తులు

బహిరంగ మలమూత్ర విసర్జనరహిత పట్టణంగా గుర్తించాలి

● తీర్మానం చేసిన మున్సిపల్ కౌన్సిల్

వికారాబాద్ రూరల్ : వికారాబాద్ మున్సిపాలిటీని బహిరంగ మలమూత్ర విసర్జన రహిత పట్టణంగా గుర్తించాలని కోరు తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ అధ్యక్షతన కౌన్సిల్ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ మున్సిపాలిటీలో స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా 2052 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించడం జరిగిందన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్డి కలిగి ఉన్న ప్రతి కుటుంబం వాటిని ఉపయోగిస్తున్నారని ఆయన చెప్పారు. మున్సిపల్ కమిషనర్ బి.సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ, స్వచ్ఛ భారత్‌లో భాగంగా నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్లకు సంబంధించిన అభ్యంతరాలు, సలహాలు, సూచనలు అందజేయడానికి సంబంధించిన ప్రాథమిక ప్రకటన విడుదల చేశామని చెప్పారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి కౌన్సిలర్లుగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు హాజరు కావాలి. అయితే మంగళవారం జరిగిన మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో నిబంధనలను తుంగలో తొక్కేశారు. మునిసిపల్ కౌన్సిల్‌లో మొత్తం 28 మంది సభ్యులుగా ఉన్నారు. వీరిలో 14 పురుష కౌన్సిలర్లు అయితే మిగతా 14 మంది మహిళా కౌన్సిలర్లు. అయితే కౌన్సిల్ సమావేశానికి 28వ వార్డు కౌన్సిలర్ జహంగీర్‌బీ మాత్రమే హాజరయ్యారు. వీరిలో 14 పురుష కౌన్సిలర్లు అయితే మిగ తా 14 మంది మహిళా కౌన్సిలర్లు. అయితే కౌన్సిల్ సమావేశానికి 28వ వార్డు కౌన్సిలర్ జహంగీర్‌బీ మాత్రమే హాజరయ్యారు. సమావేశానికి మహిళా కౌన్సిలర్ల స్థానంలో వారి భర్తలు, కుమారులు హాజరు కావడం గమనార్హం. ఈ సమావేశం లో స్వచ్ఛ భారత్ ప్రత్యేకాధికారి ఇసాక్ ఏబీ ఖాన్, మునిసిపల్ ఇంజనీర్ సత్యనారాయణ, మునిసిపల్ కౌన్సిల్‌సభ్యులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ

బాల్య వివాహం నిలిపివేత

వికారాబాద్ : అధికారుల కౌన్సెలింగ్‌తో ఓ బాల్య వివాహం నిలిచిపోయింది. ఈనెల 11వ తేదీన జరగాల్సి ఉన్న బాల్య వివాహాన్ని అధికారుల కౌన్సెలింగ్‌తో వాయిదా వేసుకున్నారు. వికారాబాద్ మండలంలోని కామారెడ్డిగూడకు చెందిన ఓ మైనర్ బాలిక (15) వివాహం మర్పల్లి మండలం, వీర్లపల్లి గ్రామానికి చెందిన పి.సుభాష్‌రెడ్డి అనే యువకుడితో నిశ్చయించారు. ఈనెల 11వ తేదీన వారి వివాహం నిర్వహిస్తున్నట్లు 1098కి సమాచారం రావడంతో తహసీల్దార్ చిన్నప్పలనాయుడు మంగళవారం తమ కార్యాలయానికి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. అధికారులు సూచించిన విధంగా తల్లిదండ్రులు బాల్య వివాహం చేయబోమని తహసీల్దార్‌కు రాతపూర్వకంగా హామీ పత్రం రాసి ఇచ్చారు.

ఫోర్‌లైన్ రోడ్డు ప్రతిపాదనల ఫైళ్లు వెనక్కి

తాండూరు : తాండూరు పట్టణంలోని ప్రధాన చౌరస్తాలలో ఫోర్‌లైన్ రోడ్డు ప్రతిపాదనల ఫైల్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి పంపించింది. ఆర్‌అండ్‌బీకి సంబంధించి ఇప్పటికే కోట్లాది రూపాయలు కేటాయించి విడుదల చేసినందున కొత్త పనులు కేటాయించి విడుదల చేసినందున కొత్త పనులు మంజూరు చేయలేమని, ఇప్పటికే ఆ శాఖ మంత్రి, సంబంధిత అధికారులు ప్రకటించిన విషయం విధితమే. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తాండూరు పర్యటనకు వచ్చినప్పుడు ఇందిరాచౌక్ నుంచి చందుమహరాజ్ విగ్రహం వరకు రూ.7.50కోట్లతో బస్టాండ్,ప్లై ఓవర్ బ్రిడ్జీ నుంచి సెయింట్ మార్క్స్ స్కూల్ వరకు రూ.9కోట్ల వ్యయంతో ఆర్‌అండ్‌బీ ద్వారా ఫోర్‌లైన్‌రోడ్లు, ఇందిరాచౌక్ నుంచి డీఎస్పీ కార్యాలయం వరకు మున్సిపాలిటీ ద్వారా రూ.4కోట్ల వ్యయంతో ఫోర్‌లైన్ రోడ్లు వేసేందుకు ప్రతిపాదనలు అందజేశారు. పంపిన ప్రతిపాదనలు తిరస్కరించడంతో ఆర్‌అండ్‌బీ శాఖ అధికారుల బృందం మంగళవారం ప్రత్యేకంగా సచివాలయంకు వెళ్లి మరోసారి ప్రతిపాదనలు పంపించారు. మంత్రి మహేందర్‌రెడ్డి ఫోర్‌లైన్ రోడ్ల ఏర్పాటుపై ప్రత్యేక చొరవపై ఆ శాఖ ఉన్నతాధికారులకు వివరించారు.



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, పలకలు పంపిణీ చేయడం అభినందనీయమని ఎంఈవో హరిశ్చందర్ అన్నారు. మంగళవారం బొంపల్లి తండా ప్రాథమిక పాఠశాలలో పరిగి పట్టణానికి చెందిన స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో 40 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. దాతలు ఇలాంటివి చేయడం వల్ల తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. -దోమ

ఆర్టీసీ బస్సులెరుగని గ్రామాలెన్నో..!?

● రవాణా సదుపాయం లేక రాకపోకలకు ఇబ్బందులు

పూడూరు: ఆ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సేవలు అంటే ఏమిటో తెలియవు. ఉదయం, సాయంత్రం చుట్టపు చూపుగా వచ్చి వెళ్లే రెండు బస్సులు తప్పితే అక్కడకు మిగతా సమయాల్లో బస్సులు రానేరావు. అక్కడున్న కొంత మంది మా గ్రామం నుంచి ఇప్పటి వరకు ఆర్టీసీ బస్సు ఎక్కి వెళ్లిన దాఖలాలు లేవంటున్నారు. ఇది పూడూరు మండల పరిధిలో కొన్ని మారుమూల గ్రామాల ప్రజల దుస్థితి. ప్రధాన రోడ్డులో గల గ్రామాలకు తప్పితే మిగతా గ్రామాలకు ఆర్టీసీ సేవలు అంతంతమాత్రమే. జిల్లా కేంద్రానికి, అటు నియోజకవర్గ కేంద్రానికి మధ్య ఉన్నప్పటికీ ఈ ప్రాంత ప్రజలకు పూర్తి స్థాయిలో ఆర్టీసీ సేవలు అందడం లేదు. ఎక్కడికి వెళ్లాలన్నా వారికి ఆటోలే దిక్కుగా మారాయి. మండల పరిధిలో 22 గ్రామ పంచాయతీలుండగా అంతరాష్ట్రీయ రహదారిపై ఉన్న సోమన్‌గుర్తి, కెరవెళ్లి, రాకంచర్ల, పూడూరు, చీలాపూర్, కొత్తపల్లి, మన్నెగూడ, ఎన్కెపల్లి, కండ్లపల్లి, అంగడిచిట్టంపల్లి గ్రామాలకు మాత్రమే ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంటున్నాయి. అయితే మండల పరిధిలోని మారుమూల గ్రామాలైన అంగడిచిట్టంపల్లి-లాట్‌పహాడ్ ప్రధాన రహదారిపై ఉన్న చన్‌గోముల్, బాకాపూర్, తిమ్మాపూర్, రేగడిమామిడిపల్లి, కంకల్, పుడుగుర్తి, మేడిపల్లికలాన్, నిజాంపేట్ మేడిపల్లి, తుర్కఎన్కెపల్లి, కడ్మూర్, గట్టుపల్లి, మంచన్‌పల్లి తదితర గ్రామాలకు ఆర్టీసీ సేవలు పూర్తి స్థాయిలో అందడం లేదు. వికారాబాద్, పరిగి డిపోల నుంచి విద్యార్థుల సౌకర్యార్థం కేవలం ఉదయం, సాయంత్రం రెండు పూటలు మాత్రమే బస్సులు నడుపుతున్నారు. ఇక్కడి గ్రామాల నుంచి విద్యార్థులతో పాటు ఆయా పనుల నిమిత్తం రోజు వందలాది మంది వచ్చి వెళ్తుంటారు. వచ్చే బస్సులు కనీసం విద్యార్థులకు కూడా సరిగ్గా సరిపోవడం లేదు. దీంతో విద్యార్థులు బస్సు టాప్‌పై ఎక్కి మరీ రాకపోకలు కొనసాగిస్తున్నారు. బస్సులు సరిగ్గా లేకపోవడంతో ఆటోల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. ఆటోవాలాలు అధిక చార్జీలు వసూలు చేస్తూ పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారు. బస్సు సౌకర్యం కల్పించాలని పలు గ్రామాల ప్రజలు పలుమార్లు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఇటీవల వికారాబాద్ డిపో నుంచి మోడల్ స్కూల్‌కు వెళ్లేందుకు విద్యార్థులకు ఏర్పాటు చేసిన బస్సు కేవలం 2 రోజులు మాత్రమే వచ్చిందంటున్నారు. పరిగి, వికారాబాద్ డిపోల నుంచి బస్సు సర్వీసులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండేలా రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని అక్కడి ప్రజలు, విద్యార్థులు కోరుతున్నారు.



బస్సు టాప్‌పై ప్రయాణిస్తున్న మోడల్ స్కూల్ విద్యార్థులు

ఆర్టీసీ సేవలు అందక ఇబ్బందులు



ఆర్టీసీ బస్సు సేవలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. విద్యార్థులు, ప్రజలకు ఆటోలే దిక్కుగా మారాయి. పరిగి, వికారాబాద్ డిపోల నుంచి ఎల్లప్పుడు బస్సులు అందుబాటులో ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.

-నర్సింహులు, ఎంపీటీసీ. చింతల్‌పల్లి



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

రేపు బ్రాహ్మణ మహా సమ్మేళనం

పరిగి: పట్టణంలోని కేవీఆర్ గార్డెన్‌లో ఈ నెల 10న గురువారం నిర్వహించనున్న జిల్లా స్థాయి బ్రాహ్మణ మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పరిగి నియోజకవర్గ బ్రాహ్మణ సంక్షేమ సంఘం పరిగి తాలుకా అధ్యక్ష, కార్యదర్శులు జి.విజయ్‌రావు, జోషి వాసుదేవరావు కోరారు. ఈ జిల్లా స్థాయి బ్రాహ్మణ మహా సమ్మేళనానికి సంబంధించి మంగళవారం పరిగిలో వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ సమ్మేళనానికి ప్రభుత్వ సలహాదారు, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కేవీ రమణాచార్యులు, రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి ఎస్.వేణుగోపాలాచారి, ఎమ్మెల్యేలు సతీష్‌బాబు, పురాణం సతీష్, ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, బేవరేస్‌కార్పోరేషన్ చైర్మన్ దేవిప్రసాద్‌రావు, సీఎం కార్యాలయం ఓఎస్‌డీ వనం జ్వాల నర్సింహారావు, బ్రాహ్మణ పరిషత్ సీఈవో చంద్రమోహన్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు కరణం ప్రహ్లాద్‌రావు, జేసీ సురేష్‌పోద్దార్, రాష్ట్ర బ్రాహ్మణ సంఘం నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు సిద్ధాంతి అభిరామ్, అరవింద్‌రావు, సంపత్, రామవేందర్‌రావు, శంకర్‌రావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి'

కులకచర్ల: ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ చంద్రకాంత్ తెలిపారు. మంగళవారం ఆటో, జీపులు, బైకులు, ఇతర ప్రైవేట్ వాహనాల యజమానులు, డ్రైవర్లతో చౌరస్తాలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కులకచర్ల ప్రధాన చౌరస్తాలో ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. వాహనాల వేగాన్ని అదుపు చేసేందుకు ఇప్పటికే వేగనిరోధక ట్యాపర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చౌరస్తాలోని నాలుగు దారుల్లో వాహనాల రాకపోకలు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామన్నారు. రోడ్లలో అడ్డంగా నిలిచిన వాహనాలను గుర్తించి ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే కేసులు నమోదు చేస్తామన్నారు. ఆయా రూట్లలో వెళ్లే ఆటోలు నిబంధనల మేరకు నిలుపుకొని నిదానంగా వెళ్లాలన్నారు. నిబంధనలు పాటించని డ్రైవర్లపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

నేడు డిప్యూటీ సీఎం, హోంమంత్రి పర్యటన

పూడూరు: నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మహమూద్అలీ, హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి మండలంలో పర్యటించనున్నట్లు పూడూరు ఎంపీడీవో సుధారాణి తెలిపారు. మండల పరిధిలోని సోమన్‌గుర్తిలో నూతనంగా నిర్మించిన సియాసత్ వారి సుజున్ ఓల్డేజ్ హోంను ప్రారంభించడంతో పాటు హరితహారం కార్యక్రమంలో భాగంగా వారు మొక్కలు నాటుతారని తెలిపారు. మంగళవారం ఇందుకు సంబంధించి ఓల్డేజ్‌హోం ఆవరణలో డీఆర్‌వో సంధ్యారాణి స్థానిక అధికారులతో కలిసి మొక్కలు నాటేందుకుగాను అన్ని ఏర్పాట్లు చేశారు.

రేపు వాలీబాల్ పోటీలు

పూడూరు: ఈ నెల 10న మండల పరిధిలోని అంగడిచిట్టంపల్లిలో ఒక్క రోజు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఏఎస్ఏ నాయకులు చంద్రకాంత్ ఓ ప్రకటనలో తెలిపారు. పోటీలో పాల్గొనాలనే ఆసక్తి గల క్రీడాకారులు ముందుగానే పేరు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9676120403, 9912332069 నంబర్లను సంప్రదించవచ్చని తెలియజేశారు.

రేషన్ డీలర్, గ్రామస్థుల మధ్య వాగ్వాదం

తహసీల్దార్‌కు ఫిర్యాదు

దోమ: రేషన్ సరుకుల పంపిణీకి సంబంధించి రేషన్ డీలర్ లబ్ధిదారుల దగ్గర రూ.10ల చొప్పున వసూలు చేయడంపై గ్రామస్థులు, డీలర్ మధ్య వాగ్వాదం జరిగింది. మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామ రేషన్ డీలర్ ధనేశ్వర్‌గౌడ్ నెల క్రితం ఒక్కో కార్డుదారుడి దగ్గర రూ.10లు వసూలుపై గ్రామస్థులు తహసీల్దార్‌కు ఇటీవల ఫిర్యాదు చేశారు. తనపై ఎందుకు ఫిర్యాదు చేశారని గ్రామస్థులను అడుగడంతో గొడవకు దారితీసింది. దీనిపై తహసీల్దార్ అజీజ్‌ఉన్నీసా విచారణ చేపట్టిన తర్వాత స్థానిక వీఆర్వో ద్వారా సరుకులు పంపిణీ చేస్తున్నారు. మంగళవారం ఆర్ఐ సురేష్, వీఆర్వో అనురాధ రేషన్‌డీలర్ దగ్గర ఉన్న కిరోసిన్‌ను తీసుకోని పంచాయతీ కార్యాలయంలో పెట్టి సరఫరా చేయాలని అక్కడకు వెళ్లారు. మా ఇంటి నుంచి ఎలా తీసుకెళతారని రేషన్‌డీలరు కుటుంబీకులు అడ్డుకున్నారు. ఈ విషయంపై రేషన్ డీలరు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని గ్రామ పంచాయతీలో పెట్టి సరుకులు పంపిణీ చేయాలని గ్రామస్థులు తహసీల్దార్‌కు విన్నవించారు. అంతలోనే డీలరు కుటుంబ సభ్యులు వచ్చి ఎలాంటి అనుమతులు లేకుండా ఎలా తీసుకెళ్తారని అడగడంతో కార్డుదారులకు, డీలరు కుటుంబ సభ్యులు ఒకరిపై ఒకరు తహసీల్దార్ కార్యాలయంలోనే దూషించుకున్నారు. దీంతో గ్రామస్థులను, డీలర్ కుటుంబసభ్యులను తహసీల్దార్ సముదాయించారు. ఐనాపూర్ రేషన్ డీలర్ విషయంపై పూర్తి స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు.



గొడవపడుతున్న రేషన్ డీలరు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు

నేటి నుంచి గిరిజన విద్యార్థి కమిటీల ఎన్నికలు

పరిగి: గిరిజన విద్యార్థి సంఘం, లంబాడహక్కుల పోరాట సమితుల ఆధ్వర్యంలో ఈ నెల 9 నుంచి 11 వరకు మూడు రోజులపాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో గిరిజన విద్యార్థి కమిటీలను వేయడం జరుగుతుందని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు పి.గోవింద్‌నాయక్ తెలిపారు. ఈ కమిటీలు వేయడంలో విద్యార్థులు సహకరించాలని కోరారు.

పాఠశాలలో రక్షాబంధన్

కులకచర్ల: స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం రక్షా బంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బాలికలు రక్షాబంధన్ కార్యక్రమంలో పాల్గొని ఒకరికొకరు రక్షగా రాఖీలు కట్టుకున్నారు. గ్రామస్థులకు విద్యార్థులు, అంగన్‌వాడీ కేంద్రం నిర్వాహకులు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ నర్సమ్మ, స్థానికులు యాదయ్య, నర్సింహులుపాల్గొన్నారు.

రక్షాబంధన్‌లో చెట్లకు రాఖీలు

కులకచర్ల: వృక్షాలను కాపాడుకోవాలనే సంకల్పంతోనే రక్షా బంధన్‌లో భాగంగా రాఖీలు కడుతున్నట్లు రక్షా బంధన్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. మంగళవారం స్థానిక పశువైద్య కేంద్రంలోని మొక్కలకు రాఖీలు కట్టి తమ అభిమానం చాటుకున్నారు మొక్కలకు రక్షణగా ఉంటామని వారు తెలిపారు. మొక్కలను కాపాడుకోవాలనే సంకల్పంతో రాఖీ కట్టే కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంకటయ్య, వెంకట్, బిచ్చన్న, ఎల్లయ్య పాల్గొన్నారు.



మొక్కకు రాఖీ కడుతున్న ఉత్సవ కమిటీ సభ్యులు

'నిధులు కేటాయించడం సంతోషకరం'

పరిగి: నాయీ బ్రాహ్మణ సంక్షేమానికి రూ.250 కోట్లు కేటాయించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జిల్లా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌నాయి, దిర్సంపల్లి మొగులయ్యనాయి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్‌నాయిని కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాయీ బ్రాహ్మణుల ఆర్థిక వెనుకబాటుతనాన్ని ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. పూర్తిగా ఆర్థికంగా వెనుకబడిన వారిని గుర్తించి వారి సంక్షేమానికి నిధులను ఖర్చు చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

తల్లిపాల వారోత్సవాలు

కులకచర్ల: మండల పరిధిలోని కుస్మసముద్రం గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులకు, బాలింతలకు తల్లిపాల విశిష్టత గురించి అంగన్‌వాడీ టీచర్లు వివరించారు.

'మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు'

కులకచర్ల: గ్రామంలోని అన్ని కాలనీల్లో మురుగు కాలువలు నిర్మిస్తామని మండల పరిధిలోని చౌడాపూర్ సర్పంచ్ పాల వెంకటమ్మ తెలిపారు. మంగళవారం చౌరస్తాలో మురుగు కాలువలు నిర్మించారు. గ్రామంలోని అన్ని కాలనీల్లో మురుగు కాలువల నిర్మాణంతో పాటు సీసీ రోడ్లు వేయిస్తామని తెలిపారు.

నేడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి పర్యటన



కొడంగల్: అభివృద్ధి కార్యక్రమాల సమీక్షతో పాటు వివాహాది వేడుకలకు ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి హాజరు కానున్నట్లు పార్టీ నాయకులు ఎండీ.యూసుఫ్, ఎన్.ప్రశాంత్, సంజీవ్‌రెడ్డి, ఎన్.రాజు తదితరులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం నియోజకవర్గంలో పర్యటించ నున్న ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి అభివృద్ధి కార్యక్రమాల పరిశీలన, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

శివాలయంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న కమిటీసభ్యులు

కొడంగల్‌రూరల్: శ్రావణమాసంలో మూడో సోమవారం సందర్భంగా స్థానిక గాడిబావి శివాలయంలో సోమవారం రాత్రి భజన తదితర కార్యక్రమాలను చేపట్టారు. మంగళవారం ఉదయం ఆల యంలో ప్రత్యేక పూజలతో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణ ప్రజలు పూజల్లో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసా దాలను స్వీకరించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు, మహిళలు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బీజేపీకి నాయకులు కావలెను..

● బలమైన నేతలు లేక కార్యకర్తల్లో నిరాశ
● కొడంగల్‌పై దృష్టిసారించని అధిష్ఠానం

దౌల్తాబాద్: నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీలో నాయకులు కరువయ్యారు. 2004 ఎన్నికల్లో టీడీపీతో పొత్తుతో ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డికి మద్దతు తెలి పడం జరిగింది. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నప్పటికీ నియోజకవర్గంలో బీజేపీలో బలమైన నాయకులు లేక పోవడంతో కార్యకర్తలు నిరాశలో ఉన్నట్లు సమాచారం. అప్పుడప్పుడు ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను ఎత్తి చూపుతూ ఆందోళనలు, రాస్తారోకోలు చేయడం జరుగు తుంది. బీజేపీలో సరైన నాయకుడు లేకపోవడంతో కార్య కర్తలు అయోమయ పరిస్థితిలో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అటల్ పింఛన్, గృహ నిర్మాణం, రోడ్లు, డబుల్ రోడ్లు, జన్‌ధన్ యోజన తదితర పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళ డంలో నాయకులు విఫలం చెందుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం నియోజకవర్గంలో స్థానికంగా ఉన్న బీజేపీ నాయకులు బలంగా లేకపోవడంతో విఫలం చెందుతున్నారనే విమర్శలు వెలువడుతున్నాయి. రాష్ట్ర



ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై అప్పుడప్పుడు స్పందిస్తూ కొంత మేర కార్యకర్తల్లో ఉత్సాహాన్ని కలిగిస్తు న్నారు. బీజేపీకి ప్రజల మద్దతు ఉన్నప్పటికీ నాయకులు లేకపోవడంతో పార్టీ కార్యకర్తలు ఇతర పార్టీల వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా అధి ష్టానం, రాష్ట్ర స్థాయి నాయకులు స్పందించి నియోజకవ ర్గంలో బలమైన నాయకులను నియమిస్తే పార్టీ పుంజు కునేందుకు అవకాశం ఉంటుందని పలువురు తమ అభి ప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

'ప్రభుత్వ భూమి ఆక్రమణపై విచారణ చేపట్టాలి'

కొడంగల్: ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతున్న దానిపై విచా రణ చేపట్టాలని గ్రామస్థుల తరఫున సబ్ కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝాకు ఇచ్చిన లీగల్ నోటీసును తిరిగి పంపించడం సరి కాదని బార్ అసోసి యేషన్ అధ్యక్ష, కార్యదర్శులు టీటరాములు, సుధాకర్‌రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఆనంద్ తదితరులు అన్నారు. మంగళవారం స్థానిక మున్సిఫ్ కోర్టు దగ్గర బార్ అసోసియేషన్ కార్యాలయంలో వారు విలేఖరులతో మాట్లా డుతూ బొంరాస్‌పేట్ మండలంలోని లగచర్ల గ్రామంలో ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూమిపై విచారణ చేపట్టాలని గ్రామస్థుల తర ఫున సబ్ కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా, తహసీల్దార్‌కు లీగల్ నోటీసులు పంపించినట్లు తెలిపారు. లీగల్ నోటీసును సబ్ కలెక్టర్ తిరస్కరించడం సరైంది కాదన్నారు. గ్రామస్థుల సమస్యలు ఉంటే ఎవరికి చెప్పుకోవాల న్నారు. సబ్ కలెక్టరే ఈ విధంగా నోటీసును తిప్పి పంపిస్తే కింది స్థాయి అధికారులు ఏ విధంగా ఉంటారో అర్థం చేసుకోవచ్చు అన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా న్యాయవాదులు బి.వెంకటయ్య, మురళీనామోజీ, వెంకటయ్యగౌడ్ తదితరులు ఉన్నారు.



సబ్ కలెక్టర్ నుంచి తిరిగి వచ్చిన నోటీసు చూపిస్తున్న న్యాయవాదులు

'పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి'



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

దౌల్తాబాద్: రాష్ట్రంలో సెప్టెంబర్ 1, 2004 నుంచి నియమించబ డిన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీపీఎస్ ను రద్దు చేయాలని ఉపాధ్యాయ పోరాట కమిటీ నాయకులు బంధప్ప, భీమప్ప, సాయిలు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం దగ్గర ఉపాధ్యాయ సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిం చారు. అక్కడి నుంచి స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని ఉప తహసీల్దార్ ప్రసాద్‌కు పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ పథకంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతనాల నుంచి 10 శాతం మిన హాయింపు ఇచ్చి అంతే మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం కలిపి మొత్తం డబ్బులను మళ్లించి లభించే విధంగా ఈ పథకాన్ని అమలు చేశారని ఆరోపించారు. కానీ ఉద్యోగులకు పదవీ విరమణ సందర్భంగా పెన్ష న్ను చెల్లించేందుకు భరోసా కల్పించడం లేదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ నాయకులు ఆంజనేయులు, రాజు, భీమప్ప, సుభాష్‌రెడ్డి, రాములు, నాన్యనాయక్, హరికాంత్, రవికుమార్, గౌరీశ్వరి, నర్సి ములు, రవి, అంజి, పాపయ్య, మనోహర్, శ్రీదేవి, వెంకటయ్య, ధరం సింగ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా అటవీశాఖ భవనాలు



అధ్వానంగా అటవీశాఖ భవనం

బొంరాస్‌పేట్: ప్రభుత్వ శాఖలకు సొంత భవనాల కోసం లక్షలాది రూపాయలు వెచ్చి స్తున్నా అవి ఉపయోగంగా లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. బొంరాస్‌పేట్ మండలంలో అటవీ శాఖ సిబ్బంది కోసం నిర్మించిన ఓ భవనంతో పాటు మండల కేంద్రంలో ఉన్న గోదాం ఉపయోగంలో లేక మూతపడి శిథిలావస్థకు చేరుకుంది. తుంకి మెట్ల గ్రామ పరిధిలో బీట్ అధికారి కార్యాల యంలో వసతి కోసం నిర్మించిన భవనం ప్రారంభించినప్పటి నుంచి వినియోగంలో లేదు. కనీసం భవనం తలుపులు తెరిచి చూసే అధికారులు సైతం అందుబాటులో ఉండకపోవడం శోచనీయం. ప్రతి రోజు అటవీ శాఖ అధికారులు భవనం ముందు నుంచే వెళ్తుంటారు కానీ...దాన్ని వినియోగం లోకి తీసుకువచ్చే ప్రయత్నం చేయడం లేదు. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ఇలాంటి భవనాలతో ప్రజాధనం దుర్విని యోగం కాదా అని మండల ప్రజలు ప్రశ్నిస్తు న్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికా రులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చైల్డ్‌లైన్‌పై అవగాహన



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైల్డ్ లైన్ 1098 గురించి ఆ సంస్థ ప్రతినిధి హన్మంత్‌రెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలల న్యాయ చట్టం, రక్షణ, సంరక్షణపై వివరించారు. కార్యక్రమంలో ఎంఈఓ హాజీమలా నమీయ పాఠశాల ఉపాధ్యాయులు వీరన్న, ఉశన్న తదితరులు పాల్గొన్నారు.
- దౌల్తాబాద్

గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో రక్షాబంధన్

బొంరాస్ పేట్: లంబాడ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో విద్యా ర్థినులు రక్షబంధన్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. మంగళవారం తుంకిమెట్ల పరిధిలోని బొట్లవనితండా గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో జగదాంబ యువజన అసోసియేషన్, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు రక్షబంధన్ కార్యక్రమాన్ని నిర్వ



రాఖీలు కడుతున్న విద్యార్థులు

హించారు. విద్యార్థినులు గిరిజన యువకులకు రాఖీలు కట్టారు. కార్యక్ర మంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు పద్మ రాణి, నాయకులు నెహ్రూనాయక్, బాలునా యక్, అర్జున్, శంకర్, సురేశ్, రాజు, గోవింద్, ప్రేమ్‌సింగ్, శ్రీను, కిషన్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న విద్యుత్ కార్మికుల సమ్మె



నిరసన తెలుపుతున్న కార్మికులు

కొడంగల్‌రూరల్: ఎన్నో ఏళ్లుగా ట్రాన్స్‌ఫార్మర్ మర మ్మతు కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరిం చడంలో విఫలం చెందుతుం దని ట్రాన్స్‌ఫార్మర్ మర మ్మతు కేంద్రం కార్మికులు మొగులప్ప, శ్రీనివాస్, అజహ రుద్దీన్, లక్ష్మణ్, రమేశ్, ఆనంద్, నబీ, బస్వరాజ్, రాములు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమ్మె మంగళవారానికి 9వ రోజుకు చేరుకోవడంతో ఒంటి కాలిపై వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రభుత్వం మొండి వైఖరిని వీడి రెగ్యులరైజ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యల సాధన కోసం నిరవధిక సమ్మెను కొనసా గిస్తామన్నారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఆమరణ దీక్ష చేపట్టను న్నట్లు పేర్కొన్నారు. నిరసనలో నర్సిములు, రషీద్, శ్రీధర్ పాల్గొన్నారు.

'ప్రహరీ గోడ నిర్మించాలి'

కొడంగల్‌రూరల్: ప్రభుత్వం పాఠశాలల భవనాలు, ప్రహరీ గోడలు, మరుగుదొడ్ల తదితర మౌలిక వసతుల కోసం లక్షలాది రూపాయలను వెచ్చిస్తున్నా అవసరం ఉన్న చోట ఖర్చు చేయకుండా, అవసరం లేని దగ్గర డబ్బులు ఖర్చు చేసి ప్రజాధనాన్ని దుర్విని యోగం చేస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాల పక్కనే ఉన్న జీసీపీఎస్ పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో ముళ్లకంపను ప్రహరీ గోడగా ఏర్పాటు చేసు కున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పాఠశాలకు ప్రహరీ గోడను నిర్మిం చాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

'ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి'

బొంరాస్‌పేట్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఆధునిక టెక్నాలజీని వినియో గించుకొని ఉన్నత స్థానాలను అధిరోహించా లని మాజీ ఎంపీపీ ప్రమీలమ్మ కోరారు. మంగళవారం మండల పరిధిలోని చౌదర్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఆమె అందించిన డిజిటల్ సామాగ్రిని పాఠశాల ఉపాధ్యాయులు ప్రారంభించి డిజిటల్ పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ఆమెను పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యా యులు సన్మానించారు. కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు రమేశ్‌బాబు, టీఆర్‌ఎస్ నాయకులు నారాయణరెడ్డి, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

యంగ్‌లీడర్స్ ఆధ్వర్యంలో రక్త నమూనా పరీక్షలు

కోట్‌పల్లి(బంట్వారం): మండల పరిధిలోని కంకణాలపల్లి గ్రామంలో 160మందికి యంగ్‌లీడర్స్ ఆధ్వర్యంలో రక్త నమూనా పరీక్షలను చేశారని మండల కోఆర్డినేటర్ సాయికిరణ్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో రక్త నమూనా పరీక్షలను నిర్వహిస్తామని, వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు తమ రక్తం ఏ గ్రూపు అని తెలిస్తే ఏదైన అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సురేందర్, ల్యాబ్ టెక్నీషియన్ నగేష్, యంగ్‌లీడర్స్ సభ్యులు రమేష్, హర్షగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ

- అమృత, ఈవోపీఆర్డీ

వికారాబాద్ అర్బన్: మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య నిర్వాహణ, మంచినీటి శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ఈవోపీఆర్డీ అమృత అన్నారు.

ప్ర: పారిశుధ్య నిర్వాహణపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జ: మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం. మురుగు కాల్వలు తీయించడం, కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నాం.

ప్ర: గ్రామాల్లో మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి. వాటిపై మీరెలాంటి చర్యలు తీసుంటున్నారు ?

జ: ఈ విషయంలో ఇప్పటికే పంచాయతీ కార్యదర్శులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. రెండు రోజులకు ఒక సారైన గ్రామాల్లో మంచినీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని ఆదేశించాం. ఏ గ్రామంలోనైన చేయనట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటాం.

ప్ర: పంచాయతీల్లో పన్నులను ఎంత వరకు వసూలు చేశారు ?

జ: కొన్ని గ్రామాల్లో ఇప్పటి వరకు వందశాతం పన్నుల వసూలు పూర్తి చేశాం. త్వరలో మిగతా గ్రామాలలో వసూలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం.

పూల సాగుపై రైతుల ఆసక్తి



గులాబి పూలు తెంపుతున్న రైతులు

నవాబుపేట: మండల పరిధిలోని గంగ్యాడ, గొల్లగూడ, అక్నాపూర్, చించల్‌పేట్, అత్తాపూర్, పులుమామిడి తదితర గ్రామాలలో రైతులు గులాబి, చామంతి కనకంబరాలు, కాగడ పూలు అధికంగా పండిస్తారు. ఈ గ్రామాలలో కొందరు రైతులు పూల పంటలపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 3గంటలకు పూలను కోసి 6గంటల లోపు హైదరాబాద్‌తో పాటు వివిధ ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నారు. కాగా కొందరు రైతులు పగటి వేళలో కోసి సాయంత్రం సమయాల్లో లింగంపల్లి, ఎర్రగడ్డ రైతు బజార్లకు తీసుకుని వెళ్లి అమ్ముతుంటారు. ఆ పూల మొక్కలకు రోగాలు వస్తున్నాయని, వాటి నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో దిక్కుతోచని పరిస్థితులను ఎదుర్కుంటున్నామని రైతులు పేర్కొంటున్నారు. వ్యవసాయ అధికారులు, హార్టికల్చర్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల రైతులు తెలిపారు. పలు సూచనలు ఇవ్వాల్సిన అధికారులు మండలానికి రాకపోవడం విడ్డూరంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన వ్యవసాయ అధికారులు స్పందించి పూల రైతులకు అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

కొనసాగుతున్న మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు



పైప్‌లైన్ వేస్తున్న దృశ్యం

మోమిన్‌పేట: ప్రభుత్వం ప్రతిపల్లెకు, ప్రతి ఇంటికి తాగు నీరు అందించాలని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు గ్రామాలలో జోరుగా కొనసాగుతున్నాయి. ప్రధాన రోడ్లకు ఇరువైపుల మిషన్ భగీరథ పైప్‌లైన్ ద్వారా తాగునీటిని అందించడానికి పైప్‌లైన్ల పనులను త్వరగా పూర్తి చేయడానికి పెద్ద, పెద్ద యంత్రాలతో కాలువలను తవ్వుతున్నారు. మండలంలోని మొరంగపల్లి గ్రామంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ల బిగింపు పనులు నడుస్తుండగా లక్షల రూపాయలు ఖర్చు చేసి వేసిన వెయ్యి మీటర్ల మురికి కాలువలను పైప్‌లైన్ వేయడానికి తొలగించారు. పైప్‌లైన్లను వెనువెంటనే యంత్రాలతో వేసి కనిపించకుండా మురికి కాలువల శిథిలాలను పక్కకు నెట్టేసారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ ఇంటి పక్కల నుంచే వెళ్లడం, పొడువైన మురికి కాలువను తొలగించడంతో ప్రజాధనం వృధా అవడంతో పాటు వర్షాలు కురిస్తే మురుగు నీరు నిలిచి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు దాపురించాయి. తప్పనిసరి పరిస్థితులలో మిషన్ భగీరథ పనులు కొనసాగుతుండడం వల్ల గ్రామస్తులు ఈ పనులపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మహాత్మాగాంధీ జీవితచరిత్రపై ఉత్తరాల పోటీలు

ధారూరు: కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జీవిత చరిత్రపై జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఉత్తరాల పోటీలకు విద్యార్థులతోపాటు విద్యావంతుల నుంచి ఉత్తరాలు తపాలాశాఖకు అందుతున్నాయి. తపాల శాఖ ఆధ్వర్యంలో డియర్ బాపు, యు ఇన్సిపిరేషన్ మి అనే అంశంపై ఉత్తరాల పోటీలను నిర్వహిస్తున్నారు. ఉత్తరాలు కనుమరుగవుతున్న క్రమంలో మళ్లీ ఉత్తరాలను పోటీల ద్వారా పరిచయం చేసేందుకు పోస్టల్ శాఖ ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ధారూరు పోస్టుమాస్టర్ రాజేశ్ తెలిపారు. ఈ పోటీల్లో రెండు విభాగాల్లో పాల్గొనవచ్చని ఒక విభాగం 18 సంవత్సరాలలోపు వారు, మరో విభాగంలో 18 సంవత్సరాలు పైబడినవారు ఉత్తరాల పోటీల్లో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. పైన పేర్కొన్నా అంశం పై 15వ తేదీ వరకు ఇన్‌ల్యాండ్ లెటర్లపై 500 పదాలకు మించకుండా రాసి పంపాలని ఆయన సూచించారు. రాసిన ఉత్తరాలను ఆయా పోస్టాఫీసుల వద్ద అందజేయవచ్చని ఆయన సూచించారు. విజేతలుగా ఎంపికైన వారికి గుజరాత్ రాష్ట్రంలోని సబర్మతి ఆశ్రమంలో ప్రధాన మంత్రి లేదా ఇతర ముఖ్యమైన వారిచే బహుమతులను అందజేస్తారని ఆయన వివరించారు. జాతీయ స్థాయిలో ఎంపికైన వారికి మొదటి బహుమతిగా రూ.50వేలు, ద్వితీయ బహుమతిగా రూ.25వేలు, తృతీయ బహుమతి కింద రూ.10వేలు అందజేస్తారని ఆయన తెలిపారు. రాష్ట్ర పరిధిలో ఎంపికైన మొదటి విజేతకు రూ.25వేలు, ద్వితీయ బహుమతి రూ.10వేలు, తృతీయ బహుమతి రూ.5వేలు అందజేయబడుతుందని వివరించారు. ఉత్తరాలను తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో రాయవచ్చని ఆయన తెలిపారు. ఉత్తరాల ప్రాముఖ్యతను తెలిపేందుకు ఈ పోటీల ద్వారా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని, పోటీలకు ఉత్తరాలు పోస్టల్ శాఖ ప్రతిరోజు వస్తున్నాయని, వాటిని పంపిస్తున్నామని ఆయన చెప్పారు. పోటీల్లో పాల్గొన్న వారు తమ ఉత్తరాలను ద చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్, తెలంగాణ సర్కిల్, డాక్‌సదన్, హైదరాబాద్-500001అనే చిరునామాకు పంపించాలని ఆయన వివరించారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

బంట్వారం: ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని తొర్మామిడి సర్పంచ్ మొగులయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తొర్మామిడి, బంట్వారం గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణపు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందన్నారు. కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ కాల్వలు నిర్మిస్తున్నామన్నారు. ఒక్కో గ్రామానికి లక్ష రూపాయల నిధులు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రవీణ్‌కుమార్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, నాయకులు ఖాజాపాషా, ప్రభాకర్ యాదవ్, చిరంజీవి, సిద్ది రాములు, స్థానిక సర్పంచ్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ ముట్టడి

వికారాబాద్ రూరల్: అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి బుధవారం కలెక్టరేట్‌ను ముట్టడిస్తున్నట్లు ఆ సంఘం జోనల్ ఇన్‌ఛార్జి మనోజ్ అన్నారు. మంగళవారం స్థానిక ఏబీవీపీ కార్యాలయంలో నిర్వహించిన నగర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కేజీ టూ పీజీ ఉచిత విద్యకు అవసరమైన చర్యలు తీసుకోవడం లేదని, రూ.4వేల కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యాహక్కు చట్టాన్ని అమలుచేయడం, వసతి గృహాలకు పక్కా భవనాలు నిర్మించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. విద్యారంగా సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ ముందుండి పోరాటం చేస్తుందని, తమ డిమాండ్ల సాధనకు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఏబీవీపీ కళాశాల ఇన్‌ఛార్జిలు దుర్గాప్రసాద్, నవీన్‌కుమార్, చైతన్య, కార్తీక్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు ప్రారంభం



ఆరాధన ఉత్సవాల్లో పాల్గొన్న జేసీ

అనంతగిరి: జిల్లా కేంద్రంలోని శ్రీ రాఘవేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 6 గంటలకు సుప్రభాతసేవ, 9 గంటలకు పంచామృతాభిషేకం, 10 గంటలకు అలంకరణ సేవ, 11 గంటలకు గురుపూజ, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆరాధన ఉత్సవాలకు జేసీ సురేష్ పోద్దార్ హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంధ్యారాణి, అర్చకులు సీతారామాచార్యులు, శేషగిరాచార్యులు, అనంతగిరి చారి, రామవేందర్ పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని వినతి



వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

కోట్‌పల్లి(బంట్వారం): ఉద్యోగ, ఉపాధ్యాయులు, కార్మికులకు ప్రభుత్వాలు ఇచ్చే పెన్షన్ భిక్ష కాదు వారి హక్కు అని ఉపాధ్యాయ సంఘం పోరాట కమిటీ(యూఎస్‌పీసీ) కోట్‌పల్లి మండల నాయకులు వెంకట్‌రెడ్డి, గోపాల్ అన్నారు. మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు ప్రభుత్వానికి సేవలు అందించినందుకు గాను వృద్ధాప్యంలో తమ శేష జీవితం సజావుగా గడపడానికి ప్రభుత్వాలు ఇచ్చే భృతి అని అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పక్కన బెట్టి ఉద్యోగులందరికి నూతన పెన్షన్ విధానాన్ని(సీపీఎస్) అమలు చేయడం తగదని వారన్నారు. సీపీఎస్ అమలు సెప్టెంబర్ 2014 నుంచి కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే పరిమితం చేస్తే నాటి, నేటి రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆధీనంలోని ఉద్యోగులకు అమలు చేయడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపించి సీపీఎస్ విధానాన్ని రద్దు చేయలని వారు డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానం రద్దయ్యే వరకు యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటయ్య, వెంకటరత్నం, బిచ్చయ్య, శోభారాణి, జరీనా, వెంకటేష్, నర్సిములు, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

నవాబుపేటలో..

నవాబుపేట: కాంట్రిబ్యూషన్ విధానాన్ని రద్దు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు జి.రాములు అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

'సమాజంలో ఆదర్శవంతులుగా రాణించాలి'

వికారాబాద్ రూరల్: సమాజంలో ప్రతి అధ్యాపకుడు ఆదర్శవంతుడిగా రాణించాలని డాక్టర్ హెచ్‌డీ ద్వారకానాథ్ అన్నారు. మంగళవారం స్థానిక న్యూ నాగార్జున ఉన్నత పాఠశాలలో టీచర్ ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులైనప్పుడే విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించ గలుగుతారని అన్నారు. అంకితభావంతో ప్రతి ఉపాధ్యాయుడు పని చేసినప్పుడే విద్యారంగం అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా ప్రతి అధ్యాపకుడికి నైతిక విలువలు, సంఘనీతి, దైవచింతన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం మానవ విలువలు సమాజంలో అడుగంటిపోతున్నాయని, ఈ సమయంలో నైతిక విలువలతో కూడిన విద్యా అవసరం ఎంతో ఉందని ఆయన అన్నారు. విద్యార్థుల్లో సైద్ధాంతిక, సృజనాత్మకత విలువలను పెంపొందించే విధంగా విద్యా విధానం ఉండాలని ఆయన పేర్కొన్నారు. మహాత్మా గాంధీజీ ప్రపంచ మేధావులందరికి ఆదర్శమని, గాంధీజీ తనకు స్ఫూర్తిప్రదాత అని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య సభ్యులు రాజరత్నం, రామారావు జ్యోషి, ప్రధానోపాధ్యాయులు ఎన్. బాబురావు, అధ్యాపకులు లక్ష్మణ్, విజయేందర్‌రెడ్డి, గోపాల్‌రావు, లాలుప్రసాద్, కరుణ, అర్చన, విజయలక్ష్మి, సిబ్బంది ఈశ్వరప్ప, రవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దివ్య

అంగన్‌వాడి, ఏఎన్‌ఎంలు కలిసి పనిచేయాలి

అనంతగిరి : అంగన్‌వాడీలు, ఏఎన్‌ఎంలు కలిసి పనిచేయాలని కలెక్టర్ దివ్య అన్నారు. మంగళవారం అనంతగిరిలో జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ఆమె అతిథిగా హాజరై మాట్లాడారు. గర్భిణులు, మాతా శిశువుల సంక్షేమంతోనే ఆరోగ్య వంతమైన సమాజం ఉంటుందన్నారు. గర్భిణి సమయం నుంచే అంగన్‌వాడీలు, ఏఎన్‌ఎంలు వారికి అందాల్సిన వైద్య, పౌషికాహారాన్ని అందించాలన్నారు. శిశువులకు సమయానికి టీకాలు అందించడం ఆరోగ్య శాఖ బాధ్యత అయితే వారికి పౌష్టికాహారాన్ని అందజేయాల్సిన బాధ్యత అంగన్‌వాడీలదన్నారు. వారికి పౌష్టికాహారం, సరైన సమయంలో టీకాలు వేయించడంలో అలసత్వం వహించకూడదన్నారు. రెండు శాఖలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి జోత్స్న, జిల్లా వైద్యాధికారి దశరథ్, సీడీపీఓలు, వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రికి రోగుల తాకిడి

గ్రామాల్లో పారిశుధ్యం లోపం..

వాంతులు, విరేచనాలు, చలి జ్వరాలతో ఆసుపత్రికి..

రోజు రోజుకు పెరుగుతున్న రోగుల సంఖ్య..


రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు నీరు

మర్పల్లి : మర్పల్లి మండలంలో పారిశుధ్య లోపం, అపరిశుభ్రత కారణంగా వాంతులు, విరేచనాలతో బాధపడుతున్న రోగుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. గత మూడు వారాల్లో ఈ లక్షణాలతో మర్పల్లి సామాజిక ఆరోగ్య కేంద్రానికి 365 మంది వరకు బాధితులు చికిత్స వచ్చారంటే పరిస్థితి గ్రామాల్లో ఏ విధంగా ఉందనేది స్పష్టమవుతోంది. మండల పరిధిలో 19 గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్యం లోపించింది. సరైన నిధులు లేక గ్రామ సర్పంచులు, పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో ఏ గ్రామంలో చూసినా మురికి కాలువలు నిండి మురుగు రోడ్లపై ప్రవహిస్తోంది. అడపాదడపా కురుస్తున్న వర్షాలతో గ్రామాల్లో నెలకొన్న పారిశుద్ధ్యం లోపం కారణంగా ప్రజలు వాంతులు, విరేచనాలతో బాధపడుతున్నారు. ఇదిలా ఉంటే, 200 మందికి పైగా మలేరియాతో బాధపడుతున్న రోగులు ఈ ఆసుపత్రికి వచ్చారు. కలుషితమైన నీరు, పారిశుధ్య లోపంతోనే రోగుల సంఖ్య పెరిగి పోతుందని వైద్య సిబ్బంది పేర్కొంటున్నారు. ఇదిలా ఉంటే, ప్రైవేట్, ఇతర పట్టణాలకు వెళ్లిన రోగుల సంఖ్య ఇంకా అదనంగా ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించిగ్రామాలలో పారిశుద్ధ్య పనులు మెరుగయ్యేలా చర్యలు తీసుకోవాలని, రోగులకు సరైన వైద్య సేవలు చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కలుషిత నీరు తాగడం వల్లే...

- డాక్టర్ రాజు, సీఏఎస్, సీహెచ్‌సీ, మర్పల్లి



వాంతులు, విరేచనాలు, చలిజ్వరంతో నిత్యం మర్పల్లి సీహెచ్‌సీకి 10 నుంచి 15మందికి పైగా వస్తున్నారు. ముఖ్యంగా కలుషిత నీరు తాగడం, గ్రామాల్లో మురుగు నీరు అధికంగా ఉండడం వల్ల దోమలు అధికమై దోమలు కుట్టడంతో ఇలాంటి విష జ్వరాలు వ్యాపిస్తున్నాయి. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పిస్తున్నా ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది.

యథేచ్ఛగా నరికివేత

- ఒకవైపు నాటుడు... మరోవైపు నరుకుడు
- చోరీ అవుతున్న కలప.. చోద్యం చూస్తున్న అధికారులు..
- ఒక వైపు హరితహారం... మరోవైపు కలప తరలింపు
- మామూమూళ్లమత్తులో అధికారులు.. వ్యాపారుల జోరు..
- నిత్యం యథేచ్ఛగా తరలిపోతున్న కలప


శనివారం రాత్రి పట్టుబడిన కలప లారీ

పరిగి: ఒకవైపు హరితహరం పేరిట ప్రభుత్వం కోట్లాది రూపాయాలు వెచ్చిస్తుండగా, మరోవైపు కలప అక్రమంగా యథేచ్ఛగా తరలిస్తున్నారు. చెట్లను సంరక్షించాల్సిన అధికారులే చూసిచూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో కలపవ్యాపారుల దందా జోరుగా సాగుతోంది. పొలాల్లోని కలప అనుమతి లేకుండా తరలిపోతుండగా, అడవుల్లో అయితే దొంగచాటుగా చెట్లను కూకటివేళ్ళతో మాయం చేస్తున్నారు. అయితే వారు మొక్కలు నాటింది కాదు. నీరు పోసి పెంచినవారు కాదు. చమటోడ్చి వాటికి కంచెవేసి కాపాడిన వారు అంతకంటే కాదు. కానీ నేడు కొందరు అక్రమార్కులు వారి సొంత ఆస్తిల్లా భావించి, ఆయా ప్రాంతాల్లో ఏపుగా పెరిగిన విలువైన చెట్లను యథేచ్ఛగా నరికితరలిస్తున్నారు. కంటికి రెప్పలా అడవిని కాపాడాల్సిన అటవీశాఖ అధికారులు మాముళ్ల మత్తులో మునిగిపోవడంతో నిత్యం అక్రమంగా కలప తరలిపోతూనే ఉంది. ఫలితంగా పచ్చటి చెట్లతో కళకళలాడుతున్న అడవులు అక్రమ వ్యాపారురులకు వరంగా మారాయని చెప్పవచ్చు. ఇటివల పరిగిలో హరితహరంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అక్రమ తరలింపుపై అధికారులకు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజు పరిగి మీదుగా కలపతరలిపోతుందని, అధికారులు ఏం చేస్తున్నారు.? తాను పట్టుకోవాలా..? అని ప్రశ్నించిన సంగతి విదితమే. ఎమ్మెల్యే స్థాయి ప్రతినిధే కలప తరలింపుపై మాట్లాడారంటే కలప తరలింపు ఏ స్థాయిలో ఉందో ఇట్టె తెలుస్తుంది. పరిగిఫారెస్ట్ రేంజ్ పరిధిలో కులకచర్ల, దోమ, పరిగి మండలాలు ఉన్నాయి. వీటి పరిధిలో 7,590 హెక్టార్ల అటవి ప్రాంతం ఉంది. వికారాబాద్ రేంజి పరిధిలోకి వచ్చే పూడూరు మండలంలో మూడు వేల హెక్టార్ల వరకు ఉంటుంది. వీటిని సంరక్షించేందుకు మూడు సెక్షన్‌లు, 8 బీట్లుగా విభజించారు. వీరి ఆధ్వర్యంలో అడవుల పర్యవేక్షణ కొనసాగాల్సి ఉంటుంది. అయితే అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కలప వ్యాపారులు, అధికారులు కుమ్మక్కై లక్షల విలువ చేసే కలపను యథేచ్ఛగా కొల్లగొడుతున్నారు.

యథేచ్ఛగా తరలుతున్న కలప...

పరిగి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అనుమతి లేకుండా పొలాల్లోనే కాకుండా అవకాశం ఉన్న చోటల్లా విలువైన కలప రోజుకింతా నరికివేతకు గురవుతోంది. అధికారుల అలసత్వాన్ని ఆసరగా చేసుకుని చెట్లను నరికి వేస్తున్నారు. అడవుల్లో ఉన్న టేకు, ఇప్ప, మద్ది, నాగోరు, బిట్లు వంటి చెట్లను గుట్టు చప్పుడు కాకుండా నరికిరాత్రికి రాత్రి తరలిస్తున్నారు. పరిగి మండలం గడిసింగాపూర్, రంగంపల్లి, నస్కల్, ఇబ్రహింపూర్, కులకచర్ల మండలం అనంతసాగర్, ముజాహిద్‌పూర్, చాకల్‌పల్లి, పీరంపల్లి, దోమ మండలం తిమ్మాయిపల్లి, ఊటుపల్లి, కిష్టాపూర్, పూడూరు మండలం దామగుండం ప్రాంతాల నుంచి కలప మాయవుతున్నది. పైసా పెట్టుబడి లేకుండా అక్రమ వ్యాపారంతో కాసులు పండించుకుంటున్నారు. ఈ ప్రైవేట్ చెట్లకు కూడా ఏలాంటి అనుమతి లేకుండా నరుకుతున్నారు. రైతుల పొలాల్లోని చెట్లు కూడా అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా నరికివేతకు పాల్పడుతున్నారు. నిత్యం 10నుంచి 15 లారీల వరకు ఆయా ప్రాంతాల నుంచి కలపను నగరానికి చేరవేస్తున్నారు. పగలంతా లారీలను నింపి రాత్రి వేళల్లో చక్కగా జారుకుంటున్నారు. ఒకవైపు ప్రభుత్వం వనాల పెంపొందించుటకు కృషి చేస్తుంటే, మరోవైపు కంచ చేను మేస్తే కాపు ఏమి చేయగలడు. అన్న చందంగా వాటిని కాపాడాల్సిన అధికారులు అక్రమార్కుల చంకలో చేరి వారికి చేయూతనందిస్తున్నారు. నామ్‌కేవాస్తేగా గత శనివారం దోమ మండలం బొంపల్లిలో ఓ కలప లారీని పట్టుకుని కేసు నమోదు చేసి చేతులు దులుపుతున్నారు. ఇలా అధికారుల కనుసన్నుల్లో అక్రమ కలప తరలిస్తున్న పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

అక్కమార్కుల వల్లే.....

ఒక కలపే కాదు, పరిగి, దోమ, కులకచర్ల మండలాల్లోని అటవీ ప్రాంతం నుంచి ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతుంది. ఒక వైపు చెట్లు, మరోవైపు ఇసుక, మట్టి అక్రమంగా తరిలిస్తున్న ఎవరూ పట్టించుకోవడం లేదు. వ్యాపారులు ఇచ్చే అమ్యామ్యాలను స్వీకరిస్తూ అటవీఅధికారులు కలప అక్రమ రవాణాను పట్టించుకోవడం లేదు. పగటి వేల కట్టెల వ్యాపారం నిర్వహించే వారి నుంచి అటవీ అధికారులకు మాముళ్లు అందుతున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కలప అక్రమ వ్యాపారుల నుంచి అటవీ శాఖ అధికారులు లక్షల్లో మూముళ్లు అంతున్నాయనే ఆరోపణలు బాహటంగా వినిపిస్తున్నాయి. అటవీ ప్రాంతంలోని కలప తరలింపు అటుంచితే, రైతుల వ్యవసాయ పొలాల్లోని చెట్లను నరకాలంటే కూడా అనుమతి కచ్చితంగా పొందాల్సి ఉంటుంది. అయితే ఇక్కడి అధికారులుగానీ, కలప వ్యాపారులుగానీ నియమ నిబంధనలేమి పట్టించుకోరు. కలపను అక్రమంగా తరలిపులో అధికారుల ప్రమేయంతోనే కొనసాగుతుందనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. క్షేత్రస్థాయిలో బీట్ ఆఫీసర్; ఎఫ్ఎస్‌వో,ఎఫ్ఆర్‌వో,ఆపై అధికారుల వరకు మాముళ్లు ఉండడంలో ఈ వ్యాపారం సవ్యంగా సాగుతోంది. ఈ విధంగా కలప వ్యాపారులు నెలవారీ మూముళ్లు లక్షల్లో ఉన్నాయంటే వ్యాపారం ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం అవుతోంది. కలప వ్యాపారం చేసే వారందరికీ ఓ వ్యక్తి మోకదామ్‌గా ఉండి వసూలు చేసి అధికారులకు అప్పచెబుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

మరో నాలుగు రోజులే..


తాండూరులో ఎస్‌ఎల్‌ఎఫ్ గ్రూపు సభ్యులతో సమావేశమైన మున్సిపల్ ప్రత్యేకాధికారి, కమిషనర్

తాండూరు : స్వచ్ఛ భారత్ కింద తాండూరు పట్టణంలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యానికి ఇంకా నాలుగురోజుల గడువు మాత్రమే మిగిలి ఉండటంతో బల్దియా అధికారులు వార్డుల బాటపట్టారు. లక్ష్యం పూర్తి చేయించేందుకు మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ రాంరెడ్డిని తాండూరు ఉన్సిపల్ ప్రత్యేకాధికారిగా నియమించారు. ఆగస్టు 2015లో స్వచ్ఛభారత్, స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ తాండూరు పేరిట ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించేందుకు గాను ఒక్కొక్క లబ్ధిదారుడికి రెండదశల్లో రూ.12వేలు చెల్లించేందుకు నిర్ణయించారు. మొత్తం 1340 మరుగుదొడ్లు నిర్మించేందుకు లబ్ధిదారులు ఎంపిక చేశారు. అయితే ఇప్పటి వరకు 900 వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కాగా, 200 మరుగుదొడ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉంది. వ్యక్తిగ గత మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి ఒక్కొక్కరికి రూ.12వేల చొప్పన 1340 మంది లబ్ధిదారులకు రూ.1కోటి 5లక్షల 12వేలు చెల్లించారు. వివిధ దశల్లో ఉన్న 200 మరుగుదొడ్ల నిర్మాణందారులకు రూ.1లక్ష చెల్లించారు. వార్డు నెంర్ 10, 12, 24, 27 వార్డుల్లో లబ్ధిదారులు పూర్తిస్థాయిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కాగా, 8వ వార్డులో 135 లక్ష్యంకు 64, వార్డునెంబర్ 19లో 58కి గాను 24 వ్యక్తిగత మరుగుదొడ్లు మాత్రమే నిర్మాణం జరిగాయి. వ్యక్తి మరుగుదొడ్ల నిర్మాణానికి ఈనెల 12 తేదీ చివరి గడువు ఉండగా, 12వ తేదీ వరకు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుంటే ఈనెల 12 నుంచి 15వ తే దీ వరకు మున్సిపాలిటీ ప్రత్యేక చొరవ చూపి నిర్మాణ పనులు ప్రారంభించాలని మున్సిపల్ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు జారీ కావడం జరిగింది. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ఎస్ఎల్‌ఎఫ్ మహిళ గ్రూపులను భాగస్వామ్యం చేసింది. గ్రూపు సభ్యులు వ్యక్తిగత మరుగుదొడ్లను సొంత డబ్బులతో నిర్మింపజేస్తే అట్టి డబ్బులను బల్దియా ఎస్ఎల్‌ఎఫ్ గ్రూపులకు చెల్లిస్తుంది. మున్సిపల్ కమిషనర్ సంతోష్‌కుమార్, ప్రత్యేకాధికారి రాంరెడ్డి బృందం వార్డుల వారీగా పర్యటించి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం ఆవశ్యంపై అవగాన కల్పిస్తున్నారు.

లక్ష్యం పూర్తి...లేదంటే నిధులకు బ్రేక్

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి జరిగితేనే మున్సిపాలిటీకి ఎస్ఎఫ్‌సీ, 14వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేస్తామని మున్సిపల్ ఉన్నతాధికారులు ఆయా మున్సిపాలిటీకి ఓరల్ ఆదేశాలు జారీ చేశారు. నిధుల కోసమై పాలకవర్గం, కౌన్సిలర్లు అధికారులు, లక్ష్యం పూర్తి చేయించేందుకు కృషి చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈనెల తర్వాత బహిరంగ మలమూత్ర విసర్జనను పూర్తిస్థాయిలో నిషేధించనున్నారు. బహిరంగ ప్రదేశాల్లో బహిర్భూమికి వెళితే జరిమానాలు విధించనున్నారు. బహిర్భూమికి ప్రజలు అధికంగా వెళ్లే ప్రాంతాలను గుర్తించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోని వారి కుళాయి కనెక్షన్లు కట్ చేయనున్నారు. విద్యుత్ సరఫరా కట్ చేసేందుకు విద్యుత్ శాఖకు లేఖ రాయనున్నారు.

'రాజీవ్ స్వగృహ' ధరలపై అసంతృప్తి

- తగ్గిస్తేనే కొనుగోలు చేస్తామంటున్న ఉద్యోగులు
- సీఎం కేసీఆర్ నిర్ణయం కోసం ఎదురు చూపు

హైదరాబాద్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ స్వగృహ ఇళ్ల విషయంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలపై ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ధరలను మరింత తగ్గిస్తేనే కొనుగోలు చేస్తామని ఇప్పటికే కొందరు ఉద్యోగులు ప్రకటించారు. రాజీవ్ స్వగృహ ఇళ్ల ధరలను తగ్గించాలని టీఎన్జీవో సంఘం నాయకులు సైతం హౌసింగ్ శాఖ అధికారులకు ఇప్పటికే వినతి పత్రాన్ని ఇచ్చారు. అయితే, స్వగృహ ఇళ్లు నిర్మించిన బండ్లగూడలో మొదటి దశలో 2245, పోచారంలో 1474 ఫ్లాట్లను అమ్మాలని సర్కార్ నిర్ణయించింది. బండ్లగూడలోని ఫ్లాట్లలో నిర్మాణం పూర్తైన వాటికి చదరపుటడుగుకు రూ. 1,900 చొప్పున, పూర్తిగా నిర్మాణం కాని ఫ్లాట్లను రూ. 1,700 చొప్పున, పోచారంలోని ఫ్లాట్లను చదరపుటడుగుకు రూ. 1,700, అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఫ్లాట్లకు రూ. 1,500 చొప్పున విక్రయించాలని నిర్ణయించింది. కాగా ఈ రెండు ప్రాజెక్టుల్లోనూ గృహ నిర్మాణం జరిగి పదేళ్లు కావస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలు తమకు భారమేనని ఉద్యోగులు అంటున్నారు. పోచారం అయితే నగరానికి చాలా దూరంలో ఉందని, అక్కడి నుంచి తాము పనిచేసే కార్యాలయాలకు చేరడానికి చాలా సమయం పడుతుందని అంటున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలు అధికంగా ఉన్నాయని, వాటిని తగ్గించాలని ఉద్యోగులు కోరుతున్నారు. మరోవైపు.. ధరల విషయంలో వెనక్కితగ్గేది లేదని రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ అధికారులు చెబుతున్నారు. ఈ నెలాఖరులో ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ ప్రారంభిస్తున్నామని పేర్కొంటున్నారు. అయితే.. ధరల విషయంలో తుది నిర్ణయం సీఎం కేసీఆర్‌దేనని అధికారులు చెబుతుండగా.. దాని కోసం ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు.

నేడు 'పట్నం'లో

జిల్లా టీమాస్ ఆవిర్భావ సభ

ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): తెలంగాణ సామాజిక, ప్రజా సంఘాల ఐక్య వేదిక (టీ-మాస్) ఫోరం జిల్లా ఆవిర్భావ సభ ఈనెల 9న ఇబ్రహీంపట్నంలోని శాస్త్రగార్డెన్‌లో జరుగుతుంది. ఈ సభకు ముఖ్య వక్తలుగా గద్దర్, కంచె అయిలయ్య, తమ్మినేనివీరభద్రం, డాక్టర్ జేబిరాజు, విమలక్క, ప్రొఫెసర్లు విశ్వేశ్వరరావు, తిరుమలి, జాన్‌వెస్లీ, సామాజిక సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటున్నారు. ఎల్బీనగర్ చౌరస్తాలో అంబేద్కర్, పూలె, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి అయిలమ్మ, శ్రీకాంత్‌చారి, బాబు జగ్జీవన్ విగ్రహాలకు పూల మాలు వేసి నివాళులు అర్పించనున్నారు. ఉదయం 11-30 గంటలకు అంబేద్కర్ చౌరస్తా నుంచి శాస్త్రగార్డెన్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు సభ ప్రారంభం కానుందని టీ మాస్ ఫోరం నాయకులు డి. జగదీష్, భూపాల్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

'ఫార్మాకంపెనీ ఏర్పాటు చేయనీయం'

యాచారం: ముచ్చర్లలో ఫార్మాకంపెనీని ఎట్టి పరిస్థితుల్లో ఏర్పాటు చేయనివ్వబోమని, ప్రపంచ దేశాలు తిరస్కరించబడ్డ కంపెనీలను ముచ్చర్లలో ఏర్పాటు చేయడం కోసం ముఖ్యమంత్రి పూనుకోవడం దారుణమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సమన్వ కమిటీ సభ్యుడు మర్రి శశిధర్‌రెడ్డి తేల్చి చెప్పారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో 'ముచ్చర్ల ఫార్మాకంపెనీ నిర్వాసితులు, కాలుష్యం' అనే అంశంపై మాజీ ఎమ్మెల్యే ఎం.కోదండరెడ్డి అధ్యక్షతన చర్చాగోష్టి జరిగింది. ఈ సందర్భంగా శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ పేదల భూములను తీసుకుంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. పచ్చని పొలాల్లో బలవంతంగా కంపెనీ ఏర్పాటు చేయడం తగదన్నారు. కోర్టులు మెట్టికాయలేసినా కంపెనీ కోసం 2013 చట్టాన్ని కాదని భూములు తీసుకోవడం చట్టవిరుద్ధమని చెప్పారు. వందేళ్లుగా సాగు చేసుకుంటున్న దేవాలయాల భూములను 400 మంది రైతుల నుంచి లాక్కోవడం సరైంది కాదన్నారు. కాస్తులో ఉన్న రైతుల పేర్లను తొలగించి దేవాలయాల పేరు మీద రెవెన్యూ అధికారులు ఎందుకు రాసారని అధికారుల తీరుపై విరుచుకుపడ్డారు. రెండ్రోజుల్లో జిల్లా కలెక్టర్, రాష్ట్ర రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సంప్రదించి రైతులను ఆదుకుంటామన్నారు. అంతకు ముందు కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను తీర్చడం కోసం పాటుపడాల్సిన ఎమ్మెల్యే ఇందుకు భిన్నంగా నడుచుకోవడం నిజంగా దారుణమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తీరుపై ధ్వజమెత్తారు. ముచ్చర్ల ఫార్మాకంపెనీ కోసం రైతులు ఉత్సాహంగా భూములు ఇస్తున్నారని మహేశ్వరం, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేలు చెప్పి రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. . చర్చాగోష్టిలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యామమల్లేష్, ప్రముఖ పర్యావరణ వేత్తలు డాక్టర్ ఇంద్రసేనా రెడ్డి,డాక్టర్ సాయిభాస్కర్, ఈశ్వర్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, రంగా రెడ్డి జిల్లా జెడ్పీఫ్లోర్‌లీడర్ ఏనుగుజంగారెడ్డి కాంగ్రెస్ నాయకులు పండాల శంకర్ గౌడ్, యాచారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దెందిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడవి తల్లి పరిరక్షకులు.. ఆదివాసీలు

- నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం
- కొండా కోనలు , ప్రకృతే వారికి ఆధారం
- కట్టూ, బొట్టూ అన్నింటిలో ప్రత్యేక శైలి



వికారాబాద్ ఫీచర్స్ : వారి వ్యవసాయ విధానాలు వినూత్నం. ఆచార వ్యవహారాలు, సంస్కృతీ సాంప్రదాయాలు అందరికీ విభిన్నం. శాస్త్ర సాంకేతిక రంగాల్లో మానవుడు సాధించిన ప్రగతి మూలంగా సమాజంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్న ప్రస్తుత తరుణంలోనూ వారు మాత్రం తమ సంస్కృతీ, సాంప్రదాయాలను అలాగే కొనసాగిస్తున్నారు. వారే కొండా, కోనలు, అటవీ ప్రాంతాల్లో అనాదిగా పట్టణాలు, నగరాలకు దూరంగా నివసించే ఆదివాసీలు. తండాలలో నివసించే గిరిజనులు, గూడెంలలో నివసించే చెంచులు సైతం ఇదే కోవకు చెందుతారు. నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరుపుకుంటున్న నేపథ్యంలో ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

● విభిన్నం.. వారి జీవన విధానం

మన ప్రాంతంలో నివసించే గిరిజనులు, చెంచులను కూడా ఆదివాసీలుగానే పరిగణిస్తారు. వారి జీవన విధానం చాలా వినూత్నంగా, విభిన్నంగా ఉంటుంది. ఎన్ని తరాలు మారినా, లోకం పోకడలో అనేక మార్పులు సంభవించినా వారు మాత్రం తమ మూలాలను విడిచిపెట్టలేదు. ప్రకృతితో మమేకమై, చెట్లూ, పుట్టలు, కొండా కోనల్లో పచ్చటి ప్రకృతి అందాల మధ్యన జీవనం సాగిస్తూ తమ కంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. వివాహాలు, వేడుకలు తదితర శుభకార్యాల నిర్వహణతో పాటు భగవంతుడి ఆరాధనలోనూ వారు అవలంభించే పద్ధతులు చాలా విభిన్నంగా ఉంటాయి. గిరిజనుల ఆరాధ్య దైవంగా భావించే తుల్జాభవానీ మాత పూజలను అత్యంత భక్తి శ్రద్ధలతో నెలరోజులకు పైగా నిర్వహించడం ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. ఆదివాసీలలో గిరిజనులను విలక్షణమైన ఒక ప్రత్యేక వర్గంగా చెప్పవచ్చు. వారిలో ఎక్కువ మంది బంధుగణమే ఉంటారు. అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలకు దగ్గరగానే నివసిస్తున్నప్పటికీ నేటికీ చాలా మంది ఆ అభివృద్ధిని అందుకోవడంలో వెనుకబడే ఉన్నారు. ఇక మారుమూల దట్టమైన కీకారణ్యంలో నివసించే చెంచుల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అటు పౌష్టికాహారం, ఇటు వైద్య సౌకర్యాలు లేక వారి జీవితం చాలా ఏళ్లుగా దయనీయంగా ఉంది. అంతా కలిసి ఒకే చోట నివసించడానికి ఆసక్తి చూపెట్టకపోవడం, తాగు నీటి కొరతతో చెంచులు సతమతమవుతున్నారు. ఇటీవలి కాలంలో కేవలం అడవుల్లోనే కాకుండా గ్రామాలకు సమీపంలో కొంత మంది చెంచులు గూడెంలను ఏర్పాటు చేసుకొని నివసిస్తుండడం మనం చూస్తూనే ఉన్నాం. అయితే 80 శాతం మంది చెంచులు మాత్రం నేటికీ గ్రామాలు, పట్టణాలకు దూరంగా నల్లమల అటవీ ప్రాంతంలోనే నివసిస్తున్నారు.

ఈ రోజునే ఎందుకంటే....

విభిన్నమైన ఆదివాసీల జీవన విధానం, వందల ఏళ్లుగా అడవి తల్లికి సహజ పరిరక్షకులుగా ప్రకృతితో సహవాసం చేస్తున్న వారి గొప్పతనం, కొండా, కోనల్లో వారి బ్రతుకు చిత్రాలు, ప్రపంచానికి తెలియజేయాలనే ఉద్దేశ్యంతో జరుపుకునేదే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం. 1994, ఆగస్ట్ 9వ తేదీన జెనీవా నగరంలో ప్రపంచ ఆదివాసీ వర్కింగ్ గ్రూప్ సమావేశం జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా గల అన్ని దేశాల్లోనూ ఆదివాసీల సమస్యలు ఒకే విధంగా ఉన్నాయని గుర్తించారు. అప్పటి నుండి వారిఅభ్యున్నతి, సమస్యల పరిష్కారమే ఎజెండాగా ప్రతి ఏటా ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయించారు.

గణనీయమైన మార్పు..

గిరిజనులు, చెంచుల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అందిస్తున్న తోడ్పాటుతో గత కొన్నేళ్లలో వారి జీవన స్థితిగతులు గణనీయంగా మెరుగుపడ్డాయి. గతంలో అడవులకే పరిమితమైన వారి కుటుంబాల నుంచి చాలా మంది విద్యావంతులుగా మారారు. రాజకీయ నాయకులుగా, ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగులుగా తమ సత్తా చాటుతున్నారు. ముఖ్యంగా ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ వెల్ఫేర్ అధారిటీ (ఐటీడీఏ) ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల్లో చేపడుతున్న కార్యక్రమాలుసత్ఫలితాలనిస్తున్నాయి. అయితే మారిన సమాజ పరిస్థితుల్లోనూ గిరిజన తండాలు, చెంచు గూడెంలలో అనాదిగా వస్తున్న సంస్కృతీ, సాంప్రదాయాలు నేటికినీ దర్శనమిస్తుండడం గొప్ప విశేషంగా చెప్పవచ్చు.

అభివృద్ధికి దూరంగా తండాలు..

ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా, తండాల అభివృద్ధికి ఐటీడీఏ, ఎస్టీ సబ్ ప్లాన్ పథకాల కింద కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్నా నేటికీ చాలా గిరిజన తండాల్లో కనీస సౌకర్యాలు కరువై గిరిజనులు నానా ఇక్కట్లకు గురవుతున్నారు. ముఖ్యంగా మెజార్టీ తండాలకు రోడ్డు సౌకర్యం లేదు. త్రాగునీరు, మరుగు దొడ్ల వంటి సౌకర్యాలు సైతం అంతంత మాత్రంగా ఉన్నాయి. అక్షరాస్యతా శాతం కూడా అంతంతే. గిరిజన విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక రెసిడెన్షియల్ పాఠశాలలను సైతం ఏర్పాటు చేసినప్పటికీ ఇంటర్‌దాటి చదివే వారి సంఖ్య నేటికీ తక్కువగానే ఉందని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా జిల్లాల సరిహద్దుల్లో ఉన్న తండాలు అభివృద్ధికి ఆమడదూరంలో నిలుస్తున్నాయి. ప్రభుత్వం వీటి పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉందని పలువురు సూచిస్తున్నారు.

మైనారిటీల సంక్షేమానికి రూ.1250 కోట్లు

మైనారిటీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ సయ్యద్ అక్బరుద్దీన్

పరిగి : మైనారిటీ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 1250 కోట్లు కేటాయించిందని మైనా రిటీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ సయ్యద్ అక్బరుద్దీన్ అన్నారు. మంగళవారం పరిగిలోని టీఆర్ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు కె.హరీశ్వర్‌రెడ్డి స్వగృహానికి ఆయన వచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను హరీశ్వర్‌రెడ్డితోపాటు, టీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా సన్మానించారు. అనంతరం అక్బరుద్దీన్ మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ మైనారిటీల సంక్షేమానికి పెద్దపీఠ వేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు రెండు, మూడు వందల కోట్లు మాత్రమే కేటాయించేవారనీ, టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఐదారు రెట్లు పెంచిందని తెలిపారు. విద్య పట్ల కూడా ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటుందనీ, అందులో భాగంగానే రాష్ట్రంలో మైనారిటీ గురుకుల పాఠశాలలను ప్రారంభించిందని చెప్పారు. మైనార్టీ గురుకులాల్లో 50 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధి నుంచి ఇటీవలే రూ. 69 కోట్లు విడుదల చేసిందన్నారు. రుణాల కోసం కార్పొరేషన్‌కు ఇప్పటి వరకు లక్ష దరఖాస్తులు వస్తే ఎమినిది వేల మందికి రుణాలు ఇప్పించడం జరిగిందని తెలిపారు. మిగతా వారికి దశలవారీగా రుణాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ఆర్.ఆంజనేయులు, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ వాహిద్‌ఆహ్మద్, మాజీ జడ్పీటీసీ అజీమొద్దీన్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి,ఎంపీటీసీ మునీరు, నాయకులు ఎండీ మౌలనా, బషీర్, రఫీక్, నజీర్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



సయ్యద్ అక్బరుద్దీన్‌ను సన్మానిస్తున్న, హరీశ్వర్‌రెడ్డి తదితరులు

ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తుకు 15 వరకు గడువు

పెద్దేముల్: మండల పరిధిలో 2017-18 సంవత్సరానికి సంబంధించి ఎస్సీ కార్పొరేషన్ నుంచి ప్రభుత్వం రుణాలు అందజేయనుందని ఈవోపీఆర్డీ సుదర్శన్ తెలిపారు. రుణాలు అవసరమైన వారు ఈనెల 15లోపు ఆన్‌లైన్ ద్వారా మీసేవలో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న తర్వాత సంబంధిత రశీదుతో పాటు దరఖాస్తు, ఆధార్‌కార్డు, కులము, ఆదాయము, బ్యాంక్‌అకౌంట్ పాసుబుక్కు జిరాక్స్‌లను మండలపరిషత్ కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు. అలాగే రెండు పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోలతో పాటు ప్రత్యేక శిక్షణ, నైపుణ్యత సర్టిఫికెట్లు ఉంటే వాటిని కూడా దరఖాస్తుతో పాటు అందజేయాలని తెలిపారు.

2019 ఎన్నికలే టార్గెట్

- 16 నెలల గడువున్నా ఇప్పటి నుంచే అసెంబ్లీ వైపు చూపులు..
- టీఆర్ఎస్, కాంగ్రెస్‌లో అసమ్మతులు
- పోటీకి సై అంటున్న అసమ్మతి నేతలు

తాండూరు: శాసనసభ ఎన్నికలకు ఇంకా 16 నెలల గడువు ఉన్నప్పటికీ తాండూరులో ఇప్పుడే ఎన్నికల హడావిడి నెలకొంది. ఈసారి తాండూరు శాసనసభ స్థానానికి పోటీ చేసేందుకు చాలామంది నాయకులు ఆసక్తి చూపుతున్నారు. ప్రధాన రాజకీయ పార్టీలైన టీఆర్ఎస్, కాంగ్రెస్ అసమ్మతి పార్టీ ముఖ్య నాయకులకు కునుకు లేకుండా చేస్తున్నారు. తాండూరు శాసనసభకు ప్రతిసారి కాంగ్రెస్ వర్సెస్ మహేందర్‌రెడ్డి మధ్య గట్టి పోటీ ఉంటుంది. టీడీపీ నుంచి, టీఆర్ఎస్ నుంచి మంత్రి మహేందర్‌రెడ్డి పోటీ చేసినా గెలుపొందారు. తాండూరు నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన మహేందర్‌రెడ్డి రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా కొనసాగుతున్నారు. తిరుగులేని శక్తిగా దూసుకుపోయిన మహేందర్‌రెడ్డి గతంలో టీడీపీ హయాంలో ప్రస్తుత వైద్య మౌలిక వసతుల చైర్మన్ పర్యాద కృష్ణమూర్తి టికెట్ కోసం గట్టి పోటీ ఇచ్చారు. ప్రస్తుతం టీఆర్ఎస్‌లో మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి తాండూరులో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అయితే టీఆర్ఎస్‌కు చెందిన రోహిత్‌రెడ్డి మంత్రితో సంబంధం లేకుండా నేరుగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. యంగ్ లీడర్స్ పేరిట గ్రామాల్లో వివిధ కార్యక్రమాలు, టీఆర్ఎస్‌లో ఉన్న అసమ్మతి నేతల ఇళ్లకు వెళ్లి వారిని మచ్చిక చేసుకోవడంతోపాటు ఎట్టి పరిస్థితుల్లో తాండూరు నుంచి పోటీ చేస్తానని పేర్కొంటున్నారు. టీఆర్ఎస్ అభ్యర్థిగా మహేందర్‌రెడ్డి బరిలో ఉంటున్నప్పుడు రోహిత్‌రెడ్డి ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారన్నది ప్రశ్న. యంగ్ లీడర్స్ పేరిట బరిలో దిగుతారని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. తాండూరు కాంగ్రెస్ అభ్యర్థిగా ఎం.రమేష్ అభ్యర్థిత్వాన్ని పార్టీ అధిష్ఠానం టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తాండూరు బహిరంగసభలో ప్రకటించారు. ఈ సారి రమేష్ కుటుంబం ఏకమై మాజీ ఎమ్మెల్యే నారాయణరావు, శాసనసభ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఎం.నరేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వనాథ్‌గౌడ్ ఏకమై బషీరాబాద్ మండలంలో ఇటీవల మహరాజుల కుటుంబీకులు ఐక్యతారాగంతో ప్రచారంలో దూసుకుపోతున్నారు. వారికి దీటుగా అసమ్మతి వర్గం డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతాసంపత్, డాక్టర్ సంపత్, మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల నర్సింహులు, శ్రీనివాసాచారి గ్రామాలకు వెళ్లి ప్రజలను, కార్యకర్తలను పలకరిస్తున్నారు. టికెట్ విషయంలో పునరాలోచించాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే బీజేపీ మినహా ఏదైనా పార్టీ నుంచి లేదా స్వతంత్రంగా రంగంలోకి దిగాలని డాక్టర్ సంపత్ యోచిస్తున్నారు. కాంగ్రెస్, టీఆర్ఎస్‌లో ఏర్పడుతున్న అసమ్మతి పార్టీ నాయకులకు కంట్లో నలుసుగా మారిం ది. బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం తాండూరులో ఏర్పాటుచేసి పార్టీ పటిష్ఠంపై దృష్టి పెట్టారు. బీజేపీ నుంచి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి యు.రమేష్ ఆసక్తి చూపుతుండగా, కాంగ్రెస్, టీఆర్ఎస్ అసమ్మ తి ముఖ్యనాయకులు రోహిత్‌రెడ్డి, ల క్ష్మారెడ్డి, సునీతాసంపత్, తమ పార్టీలో చేరుతారని, వారిలో ఎవరైనా అభ్యర్థి ఉండే అవకాశం ఉందని పార్టీలో ఇప్పటికే ప్రచారం సాగుతున్నది. టీడీపీ తరపున నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజుగౌడ్ రంగంలో ఉంటారని ఇది వరకే పార్టీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇప్పటి నుంచి శాసనసభలోకి అడుగు పెట్టేందుకు ఉవ్విళ్లూరుతున్నారు.


అభివృద్ధి పనుల్లో పాల్గొన్న మంత్రితో పర్యాద కృష్ణమూర్తి(ఫైల్)


సమావేశమైన డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి (ఫైల్)

'నాణ్యమైన విద్యనందించేందుకు కృషి చేయాలి'

యాలాల: రాష్ట్రంలో ప్రొగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్(పీఆర్టీయూ)కు మంచి పట్టుందని ఎంపీపీ సాయన్నగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని గౌతమి మోడల్ స్కూల్‌లో ఏర్పాటుచేసిన మండల పీఆర్టీయూ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో పీఆర్టీయూ భవన నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. సంఘం పక్షాన ఏమైనా సమస్యలుంటే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తంరావు, పీఏసీఎస్ చైర్మన్ సిద్రాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు అనంతయ్య, జిల్లా గౌరవాధ్యక్షుడు వెంకటొరారెడ్డి, మండల పీఆర్టీయూ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ఎంఈవో సుధాకర్‌రెడ్డి, సంఘం నాయకులు ఎల్లప్ప, నర్సిరెడ్డి, మనోహర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సాయన్నగౌడ్

సీడ్ బాల్స్‌ను ఉపయోగించాలి..

యాలాల: హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రత్యేకంగా తయారుచేస్తున్న సీడ్ బాల్స్‌ను అన్ని గ్రామాల్లో ఉపయోగించాలని ఎంపీపీ సాయన్నగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన సీడ్ బాల్స్‌ను ఆయన పరిశీలించారు. మట్టి ముద్దలో విత్తనం వేసి ఆరబెట్టిన తర్వాత వాటిని విసిరేస్తే వర్షం కురియగానే అవి మొలకెత్తి మొక్కలవుతాయని ఆయన వివరించారు. కూలీలకు కొంత మేర శ్రమ తగ్గించాలనే ఉద్దేశంతోనే సీడ్‌బాల్స్ ఉపయోగపడుతున్నాయన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ, జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో వీటిని తయారు చేసి అన్ని పాఠశాలలకు సరఫరా చేస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుధకార్, కేజీబీవీ ప్రిన్సిపాల్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


సీడ్ బాల్స్ తయారు చేస్తున్న విద్యార్థులు

ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో సామూహిక 'రక్షాబంధన్'

బషీరాబాద్: ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో మంగళవారం నావల్గ జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులు సామూహిక రాఖీ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ సునితాసంపత్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్‌చారి, ఎస్ఐ షర్ఫొద్దీన్, సర్పంచ్ వీరేశంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే సోదరభావంతో మెలగాలని రాఖీలు ఒకరికొకరు కట్టుకుని ఆత్మీయతను చాటుకోవాలన్నారు. రక్షాబంధన్ విశిష్టతను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా చైర్‌పర్సన్ వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హీర్యానాయక్, ఉపాధ్యాయులు అనిల్‌కుమార్, ఆంజనేయులు, విఠల్‌గౌడ్, అంజిలయ్య, అనిల్‌గౌడ్, అనురాగ్, సురేందర్‌చారి, రామ్‌చారి, శ్రీను, సంతోష్, అశోక్, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ చైర్‌పర్సన్‌కు రాఖీ కడుతున్న విద్యార్థులు

'మిషన్ భగీరథ' కోసం పైపులైన్ల సర్వే

తాండూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మిషన్ భగీరథ పనులు ప్రారంభమయ్యాయి. మండలానికి రూ.25.77కోట్లను మిషన్ భగీరథ కింద ఇంటింటికి మంచినీటిని అందించేందుకు ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో భాగంగా మండలంలోని 42 హ్యాబిటేషన్లు గుర్తించి అధికారులు పనులను ప్రారంభించారు. కొత్లాపూర్, గుంతబాస్పల్లి, సంకిరెడ్డిపల్లి, చెనిగేష్‌పూర్, కోణాపూర్, జినుగుర్తి, ఎల్మకన్నె గ్రామాల్లో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అయితే పైప్‌లైన్ నిర్మాణం కోసం 135 కిలో మీటర్ల మేరకు పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా మంగళవారం బెల్కటూర్ గ్రామం నుంచి ఎల్మకన్నె గ్రామం వరకు పైప్‌లైన్ నిర్మాణం కోసం అధికారులు సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు.

ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయాలని రైతుల ఆందోళన

బషీరాబాద్: లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఇవ్వాలని మంత్రి మహేందర్‌రెడ్డి, ఆ శాఖ అధికారులకు ఆదేశించినా పట్టించుకోవడం లేదని మండలంలోని కాశీంపూర్ రైతులు బి.శ్రీనివాస్, వీరేశం, నరేందర్, బాబుషరీఫ్ తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం విద్యుత్ శాఖ డీఈ కార్యాలయానికి వెళ్లి అధికారులను కలిసి మంత్రి ట్రాన్స్‌ఫార్మర్ గురించి చెప్పిన విషయమై గుర్తుచేయగా సమాధానం ఇవ్వలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. లో వోల్టేజీ సమస్యతో నీరు పారక నారుమళ్ల ఎండుముఖం పడుతున్నాయని, వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయాలని రైతులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

పెద్దేముల్: జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన యూనిఫాం దుస్తులను మంగళవారం సర్పంచ్ పద్మమ్మ చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థులు సుమారు అందరు పేదతరగతికి చెందిన వారే ఉంటారని చెప్పారు. అందుకోసం ప్రభుత్వం ఉచితంగా దుస్తులను పంపిణీ చేస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ విఠల్ పాల్గొన్నారు.

టెంకాయల దుకాణం వేలం

పెద్దేముల్: అంబురామేశ్వర్ దేవాలయం వద్ద గురువారం టెంకాయలు, వాహనాల పార్కింగ్ కోసం వేలం పాట నిర్వహించడం జరుగుతుందని దేవాలయ కమిటీ చైర్మన్ వీరేశం, కార్యదర్శి నారాయణగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. వేలం ఉదయం 11గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. వేలంలో పాల్గొనే వారు ముందుగా రూ.వెయ్యి అడ్వాన్స్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాల్సి ఉంటుందని చెప్పారు. వేలం పూర్తయ్యాక వాటిని దక్కించుకున్న వారు పాడిన పాటలో సగం అప్పుడే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు అంబురామేశ్వర్ దేవాలయం వద్దకు చేరుకుని అడ్వాన్స్ డబ్బులు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని కోరారు.

పోలీసులకు నెమలి అప్పగింత

బషీరాబాద్: మండల పరిధిలోని క్యాద్గీర గ్రామ శివారులో మంగళవారం ఉదయం పొలంలో ఓ నెమలి స్థానికుడు సాయిలు కంటపడింది. నెమలి స్పృహ కోల్పోయినట్లు ఉండటం గమనించి పట్టుకున్నాడు. ఈ నెమలిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి అప్పగించాడు. నెమలి విషయమై ఫారెస్ట్ బీట్ అధికారి జర్నప్పకు సమాచారం ఇచ్చి అప్పగించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాండూరు: పట్టణంలోని కుమ్మర్‌గల్లీ, మార్వాడీబజార్, రైల్వేస్టేషన్ రోడ్డు, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ఏరియా, నాగారం నర్సింహులు కాంపౌండ్ వాల్ ఏరియాలో విద్యుత్ సరఫరాను ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 వరకు నిలిపి వేస్తున్నట్లు మంగళవారం ఏఈ శివశంకర్ తెలిపారు. కొత్త లైన్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు వల్ల సరఫరా నిలిపి వేస్తున్నట్లు చెప్పారు.

'చిన్నారికి ఒక మొక్క'



తాండూరు: జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి హరితహారంలో భాగంగా మొక్కను 'చిన్నారికి ఒక మొక్క' పేరిట ఉపాధ్యాయులు అందజేయనున్నారు. పండ్ల మొక్కలు మినహా ఇతర మొక్కలను ఆగస్టు 15 తర్వాత ప్రతి విద్యార్థికి అందజేస్తారు. ఈ మొక్కను ఇంటి వద్ద లేదా పాఠశాల ఆవరణలో మరే చోటైనా నాటి వాటిని సంరక్షించే బాధ్యతను విద్యార్థులకే అప్పగించనున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు నాటిన మొక్కలను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.


మూడుచింతలపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్




హరితహారం మొక్కలను తీసుకెళ్తున్న గ్రామస్థుడు

జోరుగా.. హుషారుగా

మేడ్చల్ జిల్లాలో సీఎం పర్యటన విజయవంతమైంది. శామీర్‌పేట మండలం మూడుచింతలపల్లి గ్రామసభలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల సమగ్రాభివృద్ధికి త్వరలో రూ.120 కోట్లు మంజూరు చేయనున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. సభ ఆద్యతం వరాలజల్లుతో జోరుగా.. హుషారుగా సాగింది. గ్రామాల్లో విద్యార్థులు, రైతులు కథానాయకులుగా తయారుకావాలని సీఎం ఆకాంక్షించారు. రాష్ట్రంలో కరెంటు పీడ పోయిందని, రానున్న రోజుల్లో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. భూముల మ్యుటేషన్ అధికారం తహసీల్దార్లకే అప్పగించి. నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలను సృష్టించాడానికి వీలు లేకుండా కొత్త పద్ధతిలో పాసుపుస్తకాలను పంపిణీ చేస్తామన్నారు.


తెలంగాణ పోరాట యోధుడు వీరారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీఎం కేసీఆర్



సీఎం కాన్వాయి, సభా ప్రాంగణానికి వస్తున్న సీఎం కేసీఆర్



గ్రామసభలో ఫిర్యాదులు నమోదు చేస్తున్న అధికారులు, పాల్గొన్న పాఠశాల విద్యార్థులు



పోతారం సర్పంచ్ భాగ్యలక్ష్మీతో మాట్లాడుతున్న సీఎం, కేశవరంలో పంచాయతీ భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తున్న సీఎం కేసీఆర్



సీఎంకు రాఖీ కడుతున్న మహిళామణులు, పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న పండితులు




బతుకమ్మ ఆడుతున్న మహిళలు


కలెక్టర్ ఎం.వి. రెడ్డితో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, సీఎంవో సెక్రటరీ స్మితా సబర్వాల్



సీఎం కేసీఆర్‌కు రాఖీ కడుతున్న సర్పంచ్ పద్మాలక్ష్మారెడ్డి, కలెక్టర్ ఎం.వి రెడ్డితో సీఎం మాటమంతి


సీఎంకు అభివాదం చేస్తున్న నారాయణ్‌పూర్, పోతారం, అనంతారం గ్రామాల ప్రజలు

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్థా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: ఎ
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాష్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్థా

2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : ------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం

3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ---------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: డి
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి

4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : -----------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: సి
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది

5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు

6. **గడియారం: సమయం :: ధర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది ధర్మామీటర్

7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : ------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్

8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి

9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.

10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాఖియ వెల్లి
సి) ఇండియన్ షేక్‌స్పియర్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్‌స్పియర్

11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : -------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.

12. **ప్రోటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: ------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: పెరుగుదలకు ప్రోటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

- ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.
- ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యవదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యవదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ----------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించినవి. ADG ని CFI గా రాశారు.
అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I)
అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పందొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది

2. **FDB: HFD :: NLJ : ------------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: బి

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. **JOY: MQZ :: KNR : -----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. **KIG : MMM :: MLK : ----------**
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: సి

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. **HEN : FCL :: IHG: ----------**
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. **FENR: DILV :: SALT : ------------**
ఎ)PEJY బి) QFJY సి) QEJY డి) QEJX
సమాధానం: డి

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. **TRK: QPJ :: NKF : ---------**
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. **BOLD: CQOH :: KITE : ----------**
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. **MNR: GJP :: KPT : ---------**
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. **NF: SK :: GJ : ----------**
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: N పద్నాలుగో అక్షరం, S పందొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది

12. **RKNI : NHLH :: KIND : ---------**
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: బి

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. **NRKI : JUIJ :: TFNK : ---------**
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసిఎల్

యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసిఎల్)- **అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 696
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
ఎంపిక: ప్రిలిమ్స్ టెస్ట్, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
ప్రిలిమ్స్ టెస్ట్: సెప్టెంబరు 22న
మెయిన్ ఎగ్జామ్: అక్టోబరు 23న
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.uiic.co.in

ఒఐసిఎల్

ఓరియంటల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్(ఒఐసిఎల్)- **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 300
పోస్టులు - ఖాళీలు: అకౌంటెంట్స్ 20, యాక్చురీస్ 2, జనరలిస్ట్ 223, లీగల్ 30, ఆటోమొబైల్ ఇంజనీర్స్ 15, మెడికల్ ఆఫీసర్స్ 10.
వయసు: 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష: అక్టోబరు 22న
దరఖాస్తు ఫీజు: రూ.600
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 18 నుంచి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
